303848

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలు
బి. పాలాజీ & కంపెనీ
సర్కులు చేయువారు, రత్న వ్యాపారులు, విజయవాడ-3.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

వినండి!
14-12-72 రాత్రి 9-30 గం. కు ఆకాశవాణి వివిధ భారతి విజయవాడ (బి) హైదరాబాదు (సి) కేంద్రములలో సుందరం మూవీస్‌వారి
ఊరికి ఉపకారి
చిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం మీ అభిమాన నటుడు శ్రీ చలంగారి వ్యాఖ్యానంతో వినండి.

ఉదయం *** విజయవాడ - బుధవారం 13 12 1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 247, 6 పుటలు వెల 16 పైసలు ఎక్‌సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

'జైఆంధ్ర' నినాదంతో విజయవాడ ప్రజావాహిని అపూర్వ ప్రదర్శన

ప్రత్యేక రాష్ట్ర సాధనకై 100 సంస్థలకు చెందిన లక్షన్నర ప్రజల జైత్రయాత్ర

మేధావులు మొదలు శ్రమజీవులవరకు పట్టణ వీధుల్లో పరవళ్లు త్రొక్కిన ప్రజావెల్లువ

విజయవాడ, డిసెంబర్ 12:

'ప్రత్యేకాంధ్ర కావాలి' అన్న నినాదాలతో విజయవాడ పట్టణ చరిత్రలోనే అపూర్వమైన ప్రజావాహిని నేటి ఉదయం బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిపింది. లక్షన్నర మంది జనం నాలుగున్నర మైళ్ళపొడవైన ఊరేగింపులో 'ఒక్కమాటగా' 'ఒక్కబాటగా' ముల్కీ వ్యతిరేకతను వ్యక్తంచేశారు.

పి. డబ్ల్యు. డి. మైదానంలో నేటి ఉదయం నుంచి పట్టణంలోని నలుమూలల నుంచి, ఇతర పొట్టిపాడు, కంకిపాడు, మున్నగు గ్రామాలనుంచి ఆబాలగోపాలము జై ఆంధ్ర బ్యాడ్జీలు, జై ఆంధ్ర పతాకాలతో అన్నిరకాల శకటాలమీద, లారీలమీద, కాలినడకన, వికోన్ముఖులై లక్షమందికిపైగా చేరారు. పట్టణమంతా సంపూర్ణ హర్తాల్ బంద్‌లు జరిగాయి. భూస్వామ్యశాల దద్దరిల్లే ఐక్యతా నినాదాలతో పట్టణ వీధులు నిండిపోయాయి. వందకుపైగా గల వివిధ వ్యాపారసంఘాలు, యజమానుల సంఘాలు, ఎన్. జి. ఓ. లు, యువకులు, విద్యార్థులు, అధ్యాపకులు, వైద్యులు న్యాయవాదులు, అన్ని కళాశాలల బాల బాలికలు, ఆడిటర్‌లు, అధికారులు, కర్షకులు, కార్మికులు, స్త్రీలు, పురుషులు, వయోభేదం లేకుండ విజయవాడ 1వ టవున్‌కు బందరు రోడ్డుకు మధ్య జన 'వారధి'గా కనపడ్డారు. పూరేగింపు మొదట బ్యాండు మేళంకూడా ఉన్నది. జై ఆంధ్ర పతాకాలకై పిడిపాములు, సనివారు కూడా పోటీపడి ఒకటి నాలుగు చొప్పున పట్టుకున్నారు. వీధులపైన జై ఆంధ్ర తోరణాలు, ప్రతి వ్యక్తి ఒక బ్యాడ్జీ ధరించారు. బ్యాడ్జీలకు గిరాకీ 20 పైసలనుంచి రూపాయి దాకా పెరిగింది. జెండా వెల చిన్నదైనా పరేవాలుగాయుడు రూపాయిలైపోయింది.

గంటన్నర పొడవు

పి. డబ్ల్యు. డి. మైదానం నుంచి బయలు దేరిన ఈ పూరేగింపు బీసెంట్ రోడ్డులోని ఒక కేంద్రాన్ని దాటడానికి గంటన్నర పట్టింది.

పార్టీలకు, వర్గాలకు, వృత్తులకు అన్నింటికీ అతీతమైన ఈ నినాద గంభీర జన సముద్రం— మైళ్ల పొడవునా, సాగుతున్నా, ప్రశాంతంగా ఉంది.

2 వేల మంది ఎన్. జి. ఓ. లు, ప్రత్యేకాంధ్ర నినాదం చేస్తూ, సైకిళ్లలో ఈ జన వాహినిలో చేరితే 125 టూరిస్టు బస్సులలోను సిటీ బస్సులలోను 40 లారీలలోను, 170 కార్లలోను, వేలాది జనం మహాసముద్రం పాయలుగా చీలి, సెలయేళ్ళై పారుతున్నట్లు నిర్వ్యవధానంగా ఉన్న పురవీధులగుండా పోతూ ఉంటే, స్త్రీలు ఇళ్లపైనుంచి జై ఆంధ్ర నినాదాలు చేయటం అపురూపమైన దృశ్యం.

కమ్యూనిస్టుపార్టీలు తప్ప తతిమ్మా రాజకీయ పారిశ్రామిక వర్గాలు మేధావులు పాల్గొన్న ఈ పూరేగింపు సంచలనానికీ, ప్రదర్శనలకు, రాజకీయాలకు వాసికెక్కిన విజయవాడలో కూడా గత 50 సంవత్సరాలలో చూడలేదని అనుభవజ్ఞులు ముక్కున వేలేసుకుని ఉండిపోయారు.

పోలీసుల ఎర్రటోపీలు లూ "ఆంధ్ర పోలీసేన"కు అటూ యిటూ ఎర్రంచు మాదిరి మధ్యలంగా నడుస్తుండగా, చివర ఆర్. డి. వో. శ్రీ నాగభూషణరావు, డి. యస్. పి. ముకరీదర్, యితర పోలీసు అధికారులు బహుశా యిటీవలి 45 రోజుల నుంచీ ఆంధ్రరాష్ట్ర పోరాటంలోను యింతటిగొప్ప, యింతటిశాంతమైన ప్రదర్శన యిదేకావటం చేత నిశ్చితంగా కదిలారు.

సి. ఆర్. పి. దళాలు రెండు లారీలు, పోలీసులు ఒక లారీలో అయిపోతుండనుకున్న పూరేగింపు చివర 80 ఆయిల్‌టాంకర్‌లు జై ఆంధ్ర ట్యాంకర్‌లతో వున్నాయి. అడుగులు వడివడిగా వేసే యీ ప్రత్యేక ఆంధ్ర జనావాహినులు పులుపు పులుపుకు పెరిగిపోయింది.

"ఈ జనంలో భూస్వాములేలే! యీ కార్మికులకు యజమానులకు, అధికారులకు వారి క్రింది ఉద్యోగులు జరిగే పోరాటం కాదే! యిది చరిత్రవర్గ వైషమ్యాలను సురిచల్పి తరగులు కలసిన ఏకైక అపురూప సమ్మేళనం, ఆంధ్రప్రజల అభిప్రాయానికి ప్రతిబింబం. ప్రజల ఆవేదనకు పరాకాష్ఠ అని పరిశీలకులు దిగ్భ్రాంతులయిపోయి నిల్చిన సందర్భాలే ఎక్కువ.

హర్తాల్; బంద్

సిటీబస్సులను ఎవ్వరూ ఆగమనలేదు. అన్నీ పూరేగింపులో వున్నాయి. దుకాణాలు కట్టమనలేదు ఎవరూ. అందులోని యజమానులు, పనివారలు, కొనుగోలుదారులు ఒకబాటపై ప్రభుత్వం కళ్ళు తెరవాలి చెవులు తెరవాలి అంటున్నారు. వైద్యులు, ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు ఏకమైనారు. గెజిటెడ్, నాన్‌గెజిటెడ్‌లు యిద్దరూ ఆంధ్రులే.

పట్టణంలో "జైఆంధ్ర" సంచలనం తప్ప మరో కార్యక్రమం, వ్యాపారంలేదు. సమ్మెలో వున్నారంతా, బంద్‌లో సాగారంతా. ఈ బంగారు వర్తకులు, వడ్డీ వ్యాపారులు రైతులు, బైతులు అనే వ్యత్యాసాలు చెరిగిపోయాయి. బందరు రోడ్డుపై ప్రారంభమై ఏలూరు రోడ్డుమీదుగా ఒకటవ టవున్ పోలీసుస్టేషన్ మీదుగా తిరిగి బీసెంట్ రోడ్డు మీదుగా పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో చేరటానికి పురేగింపుకు 5 గంటలుపట్టింది.

పూరేగింపుకు పిలుపు నిచ్చింది రాజకీయ పార్టీలు కాదు. వాణిజ్యమండలి కార్యాచరణ సమితి కార్యవర్గం, వై. వెంకటేశ్వరరావు, సజ్జా కోటి సూర్యప్రకాశరావు, నంబూరు

(మిగతా 3 వ పేజీలో)

12వ తేదీ మధ్యాహ్నం జై ఆంధ్ర నినాదాలు దిక్కులు పిక్కటిల్లగా విజయవాడలో దాదాపు 100 సంస్థలకు చెందిన ప్రతినిధులతో లక్షన్నర ప్రజాసందోహంతో పురవీధులలో సాగిన అపూర్వ ప్రజా ప్రదర్శన

సచివాలయం ఆంధ్ర ఎన్.జి.ఓ.ల నిరవధిక సమ్మె ప్రారంభం

తెలంగాణా ఉద్యోగులు, ఆంధ్ర గెజిటెడ్ ఉద్యోగుల ఒకరోజు సమ్మె: కార్యాలయాలలో ప్రతిష్టంభన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 12: ముల్కీ నిబంధనల పరిష్కారానికి ప్రధానమంత్రి సూచించిన పంచసూత్ర పథకానికి నిరసనగా ఇవాళ ఇక్కడ సచివాలయంలోని ఆంధ్ర ఎన్. జి. వో.లు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ముల్కీ నిబంధనలు తు. చ. అమలు చేయాలని కోరుతూ తెలంగాణా ఉద్యోగులు కూడా ఇవాళ సమ్మె చేశారు.

ఉభయ ప్రాంతాల ఉద్యోగులు సమ్మె ఫలితంగా జంటనగరాలలోని సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలలో పూర్తి ప్రతిష్టంభన ఏర్పడింది.

జంటనగరాలలోని ఆంధ్రగెజిటెడ్ ఉద్యోగులు కూడా నేటి సమ్మెలో పాల్గొన్నారు.

జంటనగరాలలోని వివిధ కార్యాలయాలలో పనిచేసే ఆంధ్ర ఎన్. జి. వో.లు ఈ నెల 7వ తేదీ నుండి సమ్మె చేస్తున్న విషయం పాటకులకు విదితమే.

సచివాలయంలో ఆంధ్ర ఎన్. జి. వో.ల సమ్మె పూర్తిగా జయప్రదమైంది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన అసిస్టెంట్ సెక్రటరీలలో అధిక సంఖ్యాకులు, సెక్షన్ ఆఫీసర్లలో 50 శాతం మందికి హాజరయ్యారనీ అధికార ప్రతినిధి ఒకరు చెప్పగా, సెక్షన్ ఆఫీసర్లు 75 శాతం, గెజిటెడ్ ఆఫీసర్లలో అధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొన్నారని అసోసియేషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తెలంగాణా ఉద్యోగ సంఘాల కార్యాచరణ సమితి పిలుపును అనుసరించి తెలంగాణా ఉద్యోగులు ఇవాళ తమ పనులకు గైర్‌హాజరయ్యారు.

కాజువల్ లీవు మంజూరు చేయరాదని ఉత్తర్వు

ఇవాళ సమ్మెలో పాల్గొనడానికిపెట్టి కాజువల్‌శెలవు దరఖాస్తులను మంజూరు చేయరాదని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ఉదయం 10 గంటలకే ఉద్యోగులు గుంపులు గుంపులుగా సచివాలయం, తతితర కార్యాలయాల వద్దకు చేరారు. తరువాత సమ్మె పరిస్థితి చూచి ఇండ్లకు తిరిగిపోయారు.

పోచంపాడు చీఫ్ ఇంజినీర్ కార్యాలయ. రాష్ట్రవ్యవహారాశాఖప్రధానాధికారి కార్యాలయం పూర్తిగా బంద్ అయినవి. తెలంగాణా ఉద్యోగుల కార్యాచరణ సమితి పిలుపు ననుసరించి గెజిటెడ్ అధికారులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు, గాంధి వైద్య కళాశాల ఉస్మానియా వైద్య కళాశాలలకు చెందిన కొందరు ప్రొఫెసర్లు కూడా సమ్మెలో పాల్గొన్నారు.

"నిరాహారదీక్షేవన్న చెశారా ఈ మధ్య?"

"లేదు బా బగా!" "నా పర్సు లిటియే అంత!"

సమ్మెకు ఆంధ్ర విద్యుత్ సిబ్బంది నిర్ణయం

విజయవాడ, డిశంబరు 12: ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ సిబ్బంది సంఘంవారు, ఈనెల 26 నుంచి తాము సమ్మెచేయడానికి నిర్ణయించుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డువారికి సమ్మె నోటీసు జారీ చేశారు. ఈ సంఘం కార్యనిర్వాహకవర్గం మొన్నను ఏలూరులో సమావేశమై ఇందుకు నిర్ణయించారు. వీరి తీర్మానాలను ఈ సంఘం అధ్యక్షులు డాక్టరు టి. వి. ఎన్. చలపతిరావుగారు నే డిచ్చిన పత్రికలకు విడుదలచేశారు.

సమ్మె నోటీసులో ఉదాహరించిన వారి కోర్కెలు ఇవి:

(1) ముల్కీ నిబంధనలు, లేదా పంచసూత్ర పథకం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డుకు వర్తింపజేయరాదు (2) సర్వీసుల ప్రాంతీయీకరణ ఈ బోర్డులో జరగరాదు. (3) 1969 లో పరిపాలనా సంబంధమైన కారణాలతో ఆంధ్ర ప్రాంతానికి కొత్తగూడెం థర్మల్ ప్లాంటునుంచి మూకుమ్మడిగా ట్రాన్స్‌ఫర్ చేయబడిన ఆంధ్ర ఉద్యోగులను తిరిగి అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయాలని లేదా ఈ ప్లాంటు రెండు మూడు దశల పనిలో వారిని విలీనం చేసుకోవాలి. (పి. టి. ఐ.)

రాజధానిలో ఆంధ్ర ఆఫీసర్లకు బెదరింపు లేఖలు

హైదరాబాద్, డిసెంబర్ 12: జంటనగరాలలో పనిచేస్తున్న ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్లకు బెదరింపు లేఖలు వస్తున్నవి. ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయించుకోకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసివస్తుంది జాగ్రత్త అని ఈ లేఖలలో హెచ్చరిస్తున్నారు. లెజిస్లేటివ్ శాఖ అసిస్టెంట్ ఒకరికి ఇలాంటిలేఖ వచ్చింది.

——:o:——

తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశం వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 12: తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశం ఇవాళ జరుగవలసి ఉన్నది కాని ఎన్. జి. ఓ. ల సమ్మె కారణంగా రేపటికి వాయిదా పడింది.

మిగతా 6 గురు ఆంధ్రమంత్రుల రాజీనామా ప్రశ్నే లేదు: లక్ష్మణదాస్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: ముల్కీ సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రిమూలించిన పంచసూత్ర పథకం ఆంధ్రప్రజా నీకానికి ఆమోదం కాదంటూ లోపెట్టిమంది ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయడం అవశ్యనీయం కాదని గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ ఇవాళ పేర్కొన్నారు.

ముల్కీ సమస్య పరిష్కారానికి ఇక్కడ ఒక అంగీకారం కుదరక పోవడం వల్ల అందరూ కేంద్ర నిర్ణయానికి సిద్ధపడాలని ప్రధాన మంత్రి ఒక పరిష్కారంసూచించినపిదప అందరికీ శిరోధార్యంకావాలని శ్రీ లక్ష్మణదాస్ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూఅన్నారు.

తాము తమ సహచరులైన మరో ఐదుగురు మంత్రులు రాజీనామా చేసే ప్రశ్న ఉత్పన్నం కాదని ఆయన స్పష్టం చేశారు.

కేంద్ర అర్థిక మంత్రి శ్రీ చవాన్ అడిగినప్పుడు కేంద్ర నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమని చెప్పినని ఇప్పుడు రాజీనామాలు చెయ్యవలంటో అర్థంలేదని శ్రీ లక్ష్మణదాస్ వక్కాణించారు.

ఆంధ్ర ప్రాంతంలో నెలకొనబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికేతర నిధుల నుండి ఖర్చు చెయ్యడానికి ఒక ప్రాంతీయ సంఘాన్ని గాని, లేదా అభివృద్ధి మండలినిగాని ఏర్పాటు చెయ్యాలని మంత్రిమండలికేంద్రాన్ని కోరుతూ తీర్మానించిందని, ఈ కోర్కెను కేంద్రం అంగీకరించగలదని భావిస్తున్నానని ఆయన అన్నారు. ఒకవేళ కేంద్రం వెనుకా ముందు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వమే చట్టబద్ధమైన అధికారాలతో అట్టి అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయగలదని ఆయన చెప్పారు.

ప్రధాని పంచసూత్ర పథకం ఆంధ్ర ప్రజానీకానికి అంగీకారం కాదని రాజీనామా చేసిన మంత్రులు చెప్తున్న వాదాన్ని శ్రీ లక్ష్మణదాసు దృష్టికి తీసుకురాగా ప్రజల అభిప్రాయాన్ని ఎవరు తెలుసుకున్నారు. వారు వచ్చి చెప్పారా? అని ఎదురుప్రశ్ననేశారు.

తాము డిసెంబర్ 14వ తేదీ నుంచి ఆంధ్ర ప్రాంతంలో పర్యటన ప్రారంభిస్తా. పని, ముందుగా చిత్తూరు జిల్లాకు వెళతా పని తరువాత ఇతర జిల్లాలకు వెళతానని ఆయన అన్నారు. ముందుగా మీ స్వంతజిల్లా శ్రీకాకుళం నుండి ఎందుకు పర్యటన ప్రారంభించరని అడుగగా, అన్నిజిల్లాలకు వెళతానని, తమకు ఎట్టి భయాలు లేవని, ప్రజల నుండి పూలదండలు తీసుకున్న తరువాత రాళ్ల నిరసన ఎదినా సహించగలమని ఆయన అన్నారు.

ముల్కీ సమస్య చాలా సున్నితమైనదని ఇప్పటికీ తమ భావమని శ్రీ లక్ష్మణదాస్ వివరించారు. దీనిని రాజకీయం చేయడం

(మిగతా 5 వ పేజీలో)

గుంటూరులో సంపూర్ణ హర్తాల్

40 వర్తక సంస్థల ప్రతినిధులతో పురవీధులలో పెద్ద ఊరేగింపు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబర్ 12: పట్టణ వాణిజ్య మండలి పిలుపు ననుసరించి ఇవాళ పట్టణంలో సంపూర్ణంగా హర్తాల్ జరిగింది. 40 సంస్థలకు చెందిన సుమారు 4,5 వేల మందితో అరమైలు పొడవున పురవీధులలో పెద్ద పూరేగింపు జరిగింది. పూరేగింపు పట్టణ వాణిజ్యమండలి కార్యాలయం వద్ద మొదలయి బజారు, బ్రాడ్‌పేట, బ్రాడ్‌పేట మీదుగా [illegible] సమర్పించారు. ముల్కీ నిబంధనలను రద్దుచేయాలి లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని అందులో కోరారు.

ఈ పూరేగింపులో షాప్ గుమాస్తాలు, కిరాణా వ్యాపారస్థులు, రెడీమేడ్ దుస్తుల విక్రయదార్లు, టెక్‌స్టయిల్ డీలర్లు, బనర్ హార్డ్‌వేర్ మర్చంట్స్, కెమి. బంగారు వర్తకులు, విద్యుత్ వాణిజ్యమండలి, [illegible] సంస్థల [illegible] పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, డిసెంబరు 12: ముల్కీ నిబంధనలను సవరిస్తే అసిస్టెంట్ సర్జన్లకు కూడా వర్తింపచేస్తున్నందుకు ప్రధాని పంచసూత్ర పథకాన్ని నిరసిస్తూ, ఆంధ్ర ప్రాంత సంతతా ప్రభుత్వ ఆస్పత్రులలోని సర్జన్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, హౌజ్‌సర్జన్లు, హోమియోలు, హెల్త్ ప్రొఫెసర్లు, మెడికల్ విద్యార్థులు సమ్మె ప్రారంభించిన మరుసటి రోజు [illegible] పనిచేయగలిగారు. [illegible] విజయవాడ, [illegible] వగైరా పెద్ద ఆస్పత్రులలో కూడా ఏరో ఒకరిద్దరు సర్జన్లు తప్ప మిగతా వైద్య సిబ్బంది ఎవరూ ఆస్పత్రులకు హాజరు కాలేదు.

ఈ ఆస్పత్రులలో కొంత పేషెంటు వార్డులు మూసివేశారు. ఇన్‌పేషంట్లుగా ఉన్నవారిని ఇళ్లకు పంపించివేశారు.

గుంటూరులో ఇద్దరు వైద్యులు డాక్టర్లు పనిచేస్తున్నారు. కొంత పేషంటు వార్డులో మిగిలి ఉన్నారు. ఆస్పత్రి అంతా నిర్మానుష్యంగా ఉన్నది. (స్వ. వి.)

ప్రేక్షక మహాశయులకు
వాణిశ్రీ సమర్పించు
రవిరాజ్ ప్రొడక్షన్స్ వారి
మరపురాని తల్లి
జత్రం చూచినవారుఈచిత్రంలోనిసన్నివేశాలను, కథనుగురించిమీఅభిప్రాయాలుప్రశ్నలరూపంలో మాకార్యాలయానికిపంపినట్లయిన మీపేర్లతో సహా ప్రశ్నలనువినతికరిస్తూ కుమారి "వాణిశ్రీ" 22-12-72 తేదినరాత్రి 8-30 గంటలకు వివిధభారతి ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు కేంద్రముల లోసమాధానములయివ్వగలరు.
కావున 16-12-72 తేదీలోగా మీప్రశ్నలు మా కార్యాలయానికి పంపవేలసినదిగా కోరుచున్నాము.
ఇట్లు
వాణిశ్రీ సమర్పించు
రవిరాజ్ ప్రొడక్షన్స్
3A, భగవంతంగుప్త స్ట్రీట్
టి నగర్. మద్రాసు-17

జాదుపూడి రైల్వే స్టేషన్ వద్ద నిరాహారదీక్షలు

బెల్లాం, సోంపేట, డిశంబరు 12 : జాదుపూడి రైల్వే స్టేషను వద్ద బెల్లాం లవర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు రిలేనిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఈ రిలేనిరాహారదీక్షలు సాగుతున్నాయి. టి. సూరయ్య, లావాల బాలకృష్ణ, నాగసెట్టి సాపారావు, పట్టాతమ్మయ్య, పి. జి. వెంకటేశ్వరి, కోటంసెట్టి గోవిందలక్ష్మి లు ఈ నిరాహార దీక్షలలో పాల్గొన్నారు.

పాఠశాల నుండి నిరాహారదీక్ష శిబిరం వరకు పూరేగింపుగా వెళ్ళారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ నినాదాలు చేశారు. శ్రీ పి. అప్పల సూర్యనారాయణ పూలమాలలు వేశారు.

—:o:—

కడపలో ఎన్. జి. వోల పికెటింగ్

కడప, డిశంబరు 12 : నిషేధాజ్ఞలు ఉన్నా ధిక్కరించి శ్రీ కె. రంగారెడ్డి నాయకత్వాన విద్యార్థులు ఇక్కడ పూరేగింపు బయలుదేరదీశారు. రంగారెడ్డి సహా నూరు మంది విద్యార్థులు అరెస్టు అయినారు. తరువాత విడుదల అయారు. ఎన్. జి.వో.లు పికెటింగ్ ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉంది. (స్వ.వి)

హోమియోవతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును.

ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపాత్స్,
27—1—24, ఏలూరు రోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

పుస్తకం

"నీతికథావళి" అజ్ఞానం అంతరించి విజ్ఞానం వికసిస్తున్నా ..... ఆధ్యాత్మిక జ్ఞానం అడుగంటుతున్నా..... ఆధునిక యుగంలో అమృత బోధల నందించే అతి నూతన కథావళి.

ఉచిత ప్రతులకు : పి. బి. నెం. 1588, సికింద్రాబాదు—500003.

పశువుల వేలము

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము
ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ ప్రాజెక్టు
అన్ క్యాటిల్, లాం ఫారము
24—12—72 వ తేది ఆదివారము
ఉదయము 10గంటలకు లాంపశువులఫారము గుంటూరు—2 ఆవరణములో ప్రాజెక్టుకి చెందిన ఒంగోలు జాతి పెయ్యలు 56, కోడెదూడలు 40, వేలమువేయబడును.

ఈ వేలములో పాల్గొన దలచినవారు ముందుగా వందరూపాయలు ధరావతు కట్టి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలము అయిన పిదపవేలములో నెగ్గని వారికి వాపసు ఇవ్వబడును. వేలములో నెగ్గినవారు నదరు వేలపు సొమ్మును 3భాగం అమ్మకపు పన్నులో సహపూర్తిగావెల్లించి మరుసటిరోజులోపున తీసికొని వెళ్లవలయును. వేలమునకు సంబంధించిన తదితర నిబంధనలు భాయపరుచుటయందు లాంఫారం సైంటిస్టు వారిదే తుది నిర్ణయము. మిగతా వివరములు ఆఫీసు సమయములో ఆఫీసునందు తెలిసికొనగోరుటపైనది.

కె. నరసయ్యనాయుడు,
సైంటిస్టు ఇన్‌చార్జి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(అటవీశాఖ)
సామిల్లు డివిజన్—రాజమండ్రి

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా గవర్నమెంటు సామిల్లు, రాజమండ్రినందు కోతద్వారా వచ్చిన సుమారు 113.280 ఘ. మీ. (4,000 ఘ.నిమ. 40 దుంగలు) రద్దు తేది 19—12—1972ని మధ్యాహ్నం 3—00 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసు, సామిల్లు డివిజన్, రాజమండ్రినందు జిల్లా ఫారెస్టు ఆఫీసర్ వారిచే గాని, వారిచే అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. నికరమైన సరుకు వివరము వేలమునకు ముందుగా తెలియ చేయబడును.

వేలమునందు పాల్గొనదలచినవారు పాటకు పూర్వం రూ. 300 లు ధరావతు చెల్లించవలెను. పాడు పాటదారుడు పాట ముగిసిన వెంటనే ధరావతు గాక, పాట మొత్తంలో 1/10వ వంతు చెల్లించవలెను. పాడు పాటదారుడు పాటమొక్క భాయ పత్రము అందిన 7 రోజులలోగా మిగిలిన మొత్తం మరియు రూ. 300/— లు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించి, అగ్రిమెంటు చేయవలెను.

ఇతర షరతులు ఏవైనా జిల్లా ఫారెస్టు ఆఫీసు, సామిల్లు డివిజన్, రాజమండ్రి నుండి పొందవచ్చును.

(సం) వెంకటరావు
జిల్లా టింబర్ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

విజయవాడ ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తున్నారు. వేదికపై శ్రీ లచ్చన్న, ప్రభృతులను కూడా చూడవచ్చు.

పన్నుల వసూలును నిరాకరించడం ద్వారా ప్రభుత్వోద్యోగులుకూడా ఉద్యమంలోదూకాలి

విజయవాడ బహిరంగసభలో విశ్వనాథం ప్రభృతి నాయకుల విజ్ఞప్తి: ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటువల్లనే ఆంధ్రుల ఆత్మగౌరవం నిలబడగలదని వివరణ

విజయవాడ, డిసెంబరు 12 : ఆంధ్ర ప్రాంతం ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయ్యేవరకు పన్నుల చెల్లించడానికి ప్రజలు నిరాకరించడంతో పాటు, గెజిటెడ్ అధికారులు, మునిసిపల్ ఉద్యోగులు, గ్రామోద్యోగులు మొదలుగా గల ప్రభుత్వోద్యోగులందరూ పన్నుల వసూళ్లలో ప్రభుత్వానికి సహాయ నిరాకరణను ప్రకటించాలని నిన్నరాత్రి ఇక్కడ పి. డబ్ల్యు. డి. మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతి నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన జరిగిన ఈ మహాసభకు కేంద్ర కార్యాచరణ మండలి అధ్యక్షులలో ఒకరయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీయుతులు వసంత నాగేశ్వరరావు, కుడుపూడి ప్రభాకరరావు, శ్రీనివాసులురెడ్డి, సి. వి. కె. రావు, శ్రీ జి. లచ్చన్న, విద్యార్థి నాయకులు వి. టి. ఎం. ప్రసాద్, ఎం. వెంకయ్య నాయుడు, ఎం. ఎస్. రామారావు, శ్రీనివాసమోహనరావు ప్రభృతులు ప్రసంగిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటువల్లనే ఆంధ్రుల ఆత్మగౌరవం నిలుస్తుందని ముక్త కంఠంతో ప్రకటించారు.

వేలూరు మహిళలు సహా పదివేల మందికి పైగా ప్రజలు దాదాపు నాలుగు గంటలసేపు అత్యంత ఆసక్తితో వక్తల ప్రసంగాలను విన్నారు. తొలుత ఆంధ్ర మహిళా కమీషనర్ శ్రీ తిరుపతినేని శివప్రసాదరావు స్వాగతం చెప్పారు. తెఆంధ్ర నినాదాలతో సభాసభ మిన్నుముట్టింది. గత నెల 21న పరీక్షు కాలులలో ప్రాణాలు అర్పించిన మృతవీరులకు జోహార్లర్పిస్తూ సభవారు ఒక నిమిషం మౌనం పాటించారు.

శ్రీ తెన్నేటి ప్రసంగం

సభకు అధ్యక్షత వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలనేది ఇన్నాళ్లు శిర్షాసనం మీద పని చేస్తూ వచ్చిందని దానితో ఆంధ్రులకు ఎంతో అన్యాయం జరిగి పోయిందని అన్నారు.

ప్రస్తుత ఉద్యమం నాలుగు వేల ఉద్యోగులకో, నాలుగువేలమంది విద్యార్థులకో సంబంధించినదని జరిగే ప్రచారం అసంబద్ధమని, ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు. ఆంధ్రులు తెలంగాణాలో ఉంటే ఆత్మగౌరవంలో బ్రతికే అవకాశం లేదని భావించిన తనలాంటి వారు కూడా ఉద్యమంలో దిగక తప్పలేదని ఆయన అన్నారు. ఈ ఉద్యమం అపూర్వమైనదని చరిత్రవారులు వ్రాస్తారని నా నమ్మకం. పన్నులు చెల్లించవద్దని ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ విధంగానే పన్నులు వసూలు చేయకుండా ఉండడంలో ప్రభుత్వోద్యోగులు సహకరించాలి. గ్రామాధికారులు శిస్తులు వసూలును నిలిపివేయాలి, మునిసిపల్ ఉద్యోగులు, అమ్మకం పన్ను శాఖ ఉద్యోగులు, ఇంకా గెజిటెడ్ అధికారులు కూడా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడే వరకు ప్రభుత్వానికి పన్నుల వసూలులో సహాయ నిరాకరణ చేయాలని కోరుతున్నాను. దీనివల్ల ప్రత్యేక రాష్ట్రం వెంటనే సిద్ధించడానికి వీలుంటుంది" అని శ్రీ విశ్వనాథం చెప్పారు.

శ్రీ గౌతు లచ్చన్న

శ్రీ గౌతులచ్చన్న ఎంతో ఉద్వేగంతో చేసిన ప్రసంగం సభికులనుంచి పలుమార్లు కరతాళధ్వనులను కల్గించింది. రెండు మూడు జిల్లాలలో ఒకటి రెండు కులాలవారు ఈ ఆందోళన నడుపుతున్నారని ముఖ్యమంత్రి అనడం ఆంధ్ర జాతి యావత్తునూ అవమానపరచడమేనని శ్రీ లచ్చన్న అన్నారు. ఈ ఆంధ్ర ఉద్యమం రాజకీయ పార్టీలవల్ల ప్రారంభం కాలేదని, విద్యార్థులు వారంతగా వారు ముందుకువచ్చి ప్రారంభించారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యమాన్ని అణచడం బ్రహ్మతరం కూడాదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులపై విమర్శ

"1956లో పెద్ద మనుష్యులు ఒప్పందంలో మేము సంతకాలు పెట్టిన దానిలో ఉన్నదేమిటి ? ఈనాడు ఉద్యమం ఏమిటి ? దీనికీ దానికీ పొంతన ఏమిటి అని నేను అడుగుతున్నాను. 1956 ఒప్పందంలో ముల్కీ అనే పదం ఎక్కడ ఉన్నదని నేను కమ్యూనిస్టు సోదరులను అడుగుతున్నాను. (సభలో సిగ్గు సిగ్గు అని కేకలు) కమ్యూనిస్టు సోదరులు తమను తాము ఎందుకు వంచన చేసుకొంటారని నేను ప్రశ్నిస్తున్నాను. సబార్డినేట్ ఉద్యోగాలు 12 సంవత్సరాల నివాస యోగ్యత కలవారికే ఇవ్వాలని ఒప్పందంలో వ్రాశాము. అంతే కాని ముల్కీ అని వ్రాశాము అని ఎవరన్నా అంటే అంతకన్నా సిగ్గుబుద్ధి ఇంకోటిలేదు" అని శ్రీ లచ్చన్న గట్టిగా చెప్పారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు

కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర జాతికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడానికే తాము ముందుకు వచ్చామన్నారు. పార్టీ సమావేశంలో ఈ ఉద్యమాన్ని గురించి తాము ప్రస్తావించ ప్రయత్నిస్తే తోటి ఆంధ్ర శాసన సభ్యులు అడ్డుకొన్నారని ఆయన అన్నారు. ఆంధ్ర, తెలంగాణా ప్రజలు కలిసివుండే పరిస్థితి ఇంకేమాత్రంలేదని ఆయన స్పష్టం చేశారు.

వరిపాలనా యంత్రాంగాన్ని స్థంభింపజేయడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు

కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ తెలంగాణావారు ఆంధ్రుల పట్ల "లత్తిసాలు త్రాగి రొమ్ము గుద్దినట్లు"గా వ్యవహరించారన్నారు. న్యాయవాదులు, వైద్యులు, గెజిటెడ్ అధికారులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ఒక్కసారిగా దూకిన ఈ ఉద్యమం భూస్వామ్య ఉద్యమం అని కొందరు బూటక ప్రచారం చేయడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.

మంగళగిరిసమితి అధ్యక్షుడు శ్రీ జి. గంగాధరరెడ్డి ఆంధ్రరాష్ట్రపిడ్డికోసం జరిగేకుట్రలో అందరూ సహకరించాలన్నారు.

పంచసూత్ర పథకం పంచభూత పథకమని విద్యార్థి నాయకుడు శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ పేర్కొన్నారు.

శ్రీ శ్రీరాములు

శాసన సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగిస్తూ 16 ఏండ్లుగా త్యాగాలుచేసి విసిగిన ఆంధ్రజాతి ఈనాడు ప్రత్యేకరాష్ట్రాన్ని కోరుతోందన్నారు. ఉద్యమంలో స్వార్థపరశక్తులు, భూస్వామ్యశక్తులు పున్నాయనడం అర్థరహితమని, ఈ మాటలు ఎంగిలి ముక్కలని ఆయన విమర్శించారు. జిల్లా అధికారులు, గెజిటెడ్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు సహాయ నిరాకరణ ప్రారంభిస్తే త్వరలోగా మన గమ్యాన్ని చేరుకోవడానికి వీలవుతుందని ఆయన చెప్పారు.

ఎవరు దురభిమానులు

విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ప్రసంగిస్తూ ప్రత్యేక తెలంగాణా కోసం పోరాడి ఆంధ్రులను అవమానపరచి ఈనాడు మంత్రివర్గంలోవున్నవారు ప్రాంతీయ దురభిమానులా లేక ఎవరి ప్రోత్సాహం లేకుండానే తమంతట తాముగా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆంధ్ర ప్రజల ప్రాంతీయ దురభిమానులా అని ప్రశ్నించారు.

ప్రజా ఉద్యమాన్ని చల్లార్చడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని మరో విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. శ్రీనివాసమోహన్ నిప్పులు తంగా విమర్శించారు.

విద్యార్థి నాయకులు శ్రీ కె. హరిబాబు, శ్రీ ఎం. ఎస్. రామారావు కూడా మాట్లాడారు.

శ్రీనివాసులురెడ్డి విమర్శ

శాసనసభ్యుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, విశాఖపట్నం రాజధానికావాలని తాము చెప్పాలని కమ్యూనిస్టులు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. హైదరాబాదు నుంచి పదిశాతంలో ఆంధ్రులు పెన్షను తీసుకొంటున్నారని తమకు తెలిసిందని ఇక్కడి ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల కార్యాచరణ సంఘం కన్వీనర్ తెలియజేశారు. ఇప్పు ఖాళీచేసి వెళ్లమని పోలీసు తీవ్ర పరిణామాలకులోనుగావలసి ఉంటుందని ఈనాడు కనిపించడంలేదని, వారికోసం వారి నియోజక వర్గాల ప్రజలు వ్యక్తికా ప్రకటనలు చేయడం అవసరమని ఆయన చలోక్తి విసిరారు.

రాజీనామాలు ఇచ్చిన 9 మంది మంత్రులు ముఖ్యమంత్రి ద్వారా గవర్నర్‌కు పంపించి బయటకు వచ్చేస్తే, వారికి వీరోచితమయిన స్వాగతం ఇస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు మనం పోరాడాలన్నారు. "ప్రజా సమితి లక్ష్యం మన లక్ష్యం ఒక్కటే కాబట్టి పరస్పరం సహకరించుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని బంద్ చేద్దామని తెలంగాణాప్రజా సమితి వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆయన అన్నారు.

శాసనసభ్యులు శ్రీ సి. వి. కె. రావు ప్రభృతులు కూడా ప్రత్యేకాంధ్ర రాష్ట్రావశ్యకతను నొక్కి చెబుతూ ప్రసంగించారు.

వేదికపై శాసనసభ్యులు శ్రీ నిళ్ళంకర రావు వెంకటరత్నం, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రభృతులు ఆసీనులై ఉన్నారు.

ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన విజయవాడలో జరిగిన బహిరంగసభ దృశ్యాల

రాజీనామా ఇచ్చిన మంత్రులలో ఏ భేదాలు ఏవీ లేవు: కాకాని ప్రకటన

తమ రాజీనామాల ఆమోదానికై గట్టిగా పట్టుబట్టుతున్నట్టు వివరణ

విజయవాడ, డిశంబరు 12 : రాజీనామా ఇచ్చిన 9 మంది ఆంధ్ర మంత్రులలో ఎటువంటి విభేదాలు లేవని, తామంతా కలసి కట్టుగానే వ్యవహరిస్తున్నామని వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

లేఖలో కొందరు రాజీనామాలు ఉపసంహరించుకోవచ్చునని పుకార్లు ఎంత మాత్రం నమ్మవద్దని ఆయన కోరారు.

తమ రాజీనామా లేఖలు కాంగ్రెస్ అధ్యక్షునికి ఇచ్చివచ్చామని, రాజీనామాలు ఆమోదించవలసిందిగా పట్టుబడుతున్నామని ఆయన చెప్పడించారు.

శ్రీ కాకాని హైదరాబాద్ నుంచి నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత కారులో ఇక్కడికి వచ్చారు.

రాజీనామా చేసిన మంత్రులలో ఎలాంటి అరమరికలు, పునరాలోచనలు, గుంజాటనలు లేవని మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, మంత్రి శ్రీ డి. మునిస్వామి నీతినిజాయితీలతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారని, ఎలాంటి పదవులను విశ్వసించవద్దని శ్రీ కాకాని విజ్ఞప్తి చేశారు.

తమ కోర్కెలను వివరిస్తూ తొమ్మిది మంది మంత్రులు సంతకాలు చేసిన వినతి పత్రం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాల్ శర్మకు సమర్పించారు. దానితోపాటు ముఖ్యమంత్రి పేరిట వ్రాసిన రాజీనామా లేఖలను కూడా శ్రీ శర్మకు సమర్పించడం జరిగిందని శ్రీ కాకాని వివరించారు.

తమ రాజీనామాలను ఆమోదిస్తారని తలుస్తున్నామని, అంగీకరించమనే తాము కోరుతున్నామని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తే బాగుంటుందన్న సూచన వచ్చింది అయితే అలాంటి పరిస్థితి ఇప్పుడు రాలేదని. ఆవసరమైతే అంతా కంటే దానికి కూడా రాజీనామా యివ్వవచ్చునని చెప్పడం జరిగిందని అన్నారు.

బాధ్యతగల కొందరు వ్యక్తులు రాజీనామాలు చేసిన మంత్రులలో ఐక్యత లేదంటు ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తున్నదని అది కేవలం వదంతి అని వాటిని నమ్మవద్దని శ్రీ కాకాని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరు, ఒంగోలు, కృష్ణా జిల్లాలలో పర్యటించి తాము 14వ తేది రాత్రికి హైదరాబాద్ చేరదలచామన్నారు.

రాజీనామాలు సమర్పించిన మంత్రులు జిల్లాలలో పర్యటనకు చాలా మంది బయలుదేరారు. మిగిలినవారు బయలుదేరుతున్నారు. దేవాదాయశాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు పశ్చిమగోదావరి జిల్లా పర్యటన కోసం నేడు ఉదయం యిక్కడకు వస్తున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న రాత్రి 1 గంట ప్రాంతంలో ఆంధ్రపత్రిక ప్రతినిధికి తాము "గ్రామాల్లోకి ప్రజలలోకి పోవాలనే వచ్చామని, యీ విషయమే నందిగామ వద్ద ప్రజలకు వివరించామనిచెప్పారు. ఆపోలోకు తావు యిచ్చే ప్రచారాలు, దుమారాలు సమంజసమే. వాటిని ఎంత మాత్రం పట్టించుకోరాదు. ముఖ్యమంత్రి ఏదో మాపై బత్తిడి తెచ్చే ప్రయత్నాల విషయం కూడా నమ్మరాదు. అట్లా లొంగే వారం కాదు అని ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

నందిగామవద్ద పలువురు తమను మీరింత ఆలస్యంగా ఎందుకు రాజీనామా చేశారు. మళ్లీ మారుతారా ? అన్నారని, అన్నింటికీ తాము చెప్పామని, రాజీనామాచేసిన వ్యవసాయ మంత్రి పేర్కొన్నారు.

శ్రీ కాకాని, హరిజన మంత్రులు ఇరువురు ఏ మాత్రం లొంగని లెంగని వారంటూ, శ్రీయుతులు మునిస్వామి, సుబ్బారావులను ప్రశంసించారు.

విజయవాడలో రెజిస్ట్రేటర్ల సమావేశం యీ 17కే ఏర్పాటు చేసే విషయం, కర్నూలులో గల శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో ఫోన్ ద్వారా సంప్రదించే నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి అన్నారు.

శ్రీ కాకానిని నేడు శ్రీ నెనిగల్ల సత్యనారాయణ (మాజీమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యులు) ఎం. ఎల్. సిలు శ్రీయుతులు చదలవాడ వెంకట్రావు, లక్ష్మీనేని బాబ్రారావు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, ఎం. ఎల్. సి.లు కొల్లూరు సోమేశ్వరరావు, శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావు, ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ బాదినేనిసుబ్రహ్మణ్యరావు, మైలవరం సమితి అధ్యక్షుడు శ్రీ వి. భాస్కరరావు శ్రీ పేటబాబయ్య ప్రభృతులు శ్రీ ప్రసాద్ తోపాటు కొంతమంది విద్యార్థి ప్రతినిధులు కూడా శ్రీ కాకానిని కలుసుకున్నారు.

హైదరాబాద్‌లో లుప్తులు ముఖ్యమంత్రి సిద్ధార్థ కలుసుకు చెప్పడం కూడా ఉన్నట్టు తెలియరు కాదు ! శ్రీ కృష్ణమూర్తి మాయుడు, శ్రీ బత్తిన మాత్రమే. వారున్నారుతమ ప్రాంతాలను రక్షిస్తారు అని మంత్రి అన్నారు.

కొత్తగూడెంలో వంద ఆంధ్ర కుటుంబాలపై బెదిరింపులు

రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 12 : కొత్తగూడెం ధర్మల్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆంధ్ర ఇంజనీర్లను, ఇతర సిబ్బందిని తమ ఇళ్లను వెంటనే అర్ధరాత్రి 12 గంటలలోగా ఖాళీ చేసి, వెళ్ళిపోవలసిందని తెలంగాణా సమిష్టి కార్యాచరణ సుందరి కొత్తగూడెం విభాగంవారు బెదిరిస్తున్నట్లు తమకు తెలిసిందని ఇక్కడి ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల కార్యాచరణ సంఘం కన్వీనర్ తెలియజేశారు. ఇప్పు ఖాళీచేసి వెళ్లకపోతే తీవ్ర పరిణామాలకులోనుగావలసి ఉంటుందని కూడా ఉద్యోగులను బెదిరిస్తున్నట్లు తెలిసింది.

ఈ ధర్మల్ స్టేషన్‌లో సంబంధించి పైగా ఆంధ్ర ఉద్యోగులు ఉన్నారు. ఇప్పుడు ఈ పందకుపైగా ఆంధ్రులుబాలు భయాందోళనలతో ఉన్నారు. అందువల్ల ఈ ఆంధ్ర కుటుంబాలకు తక్షణమే రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఇంజనీర్ల సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

5వ రోజున కూడా ఎన్.జి.ఓ.లసమ్మెకొనసాగింపు

హైదరాబాద్, డిసెంబరు 12 : ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ఉద్యోగులు సమ్మె ప్రారంభించి ఐదు రోజులయింది. ఇది నేటి రోజులు సాగుతుంది.

జిల్లాలో పూర్తిగాను, రాజధానిలో 95 శాతం సమ్మె జరిగిందని ఆంధ్ర సంఘం ప్రతినిధి పేర్కొన్నారు.

రాజధానిలోని 64 ప్రభుత్వ కార్యాలయాలలో 28 శాతంవరకు హాజరయినారని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. మరి 13 కార్యాలయాలలో అసలు సమ్మెలేదని ఆ ప్రతినిధి వివరించారు. రాష్ట్రస్థాయి ఉద్యోగులలో 70 శాతం పైబడినవారు సమ్మె పిలుపును గుర్తించలేదని కూడా ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంకు చెందిన జూనియర్ ఇంజనీర్లు, సివిల్ అసిస్టెంటు సర్జనులు సమ్మెలో నిన్న పాల్గొన్నారు.

ఇక్కడి సచివాలయంలో పని చేస్తున్న ఆంధ్ర ఉద్యోగులు నేటినుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు.

పంచసూత్ర పథకం పట్ల నిరసనగా గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు సర్వీసు సంఘాలవారునగరం, జిల్లా, తాలూకాస్థాయిలో నేడు సమ్మె చేస్తారు. ముల్కీ నిబంధనల అమలుకు కాలపరిమితి విధింపు పట్ల వారు వ్యతిరేకతను, వాటి అమలుకు ఆర్డర్ల విధింపు పట్ల వ్యతిరేకతను వారు తెలియ జేస్తున్నారు.

నేటి నుండి నిరవధిక సమ్మె చేయదలచిన వారిపై ప్రభుత్వం గట్టి చర్య తీసుకోదలచింది. విద్యాసంబంధలయిన నిరుద్యోగులనుండి కొత్తవారిని తీసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటులు చేస్తున్నదని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

మున్ముందు నియామకాలలోకూడా ఇలాంటి వారికి ప్రాధాన్యం యిస్తారు. సమ్మె చేసిన గెజిటెడ్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తారు.

—:o:—

విజయవాడలో 17న ఆంధ్ర రెజిస్ట్రేటర్ల సమావేశం

విజయవాడ, డిసెంబరు 12 : ఈ నెల 17 మధ్యాహ్నం 1 గంటకు తమ మంత్రి పదవికి రాజీనామా చేసిన ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన ఇక్కడ రాజీనామా చేసిన మంత్రులు, ఆంధ్ర కాంగ్రెసు ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, సమితి అధ్యక్షులు, మాజీ మ్యూనిసిపల్ చైర్మన్‌లు మున్సిపల్ వారంతా సమావేశం కాగలరని కన్వీనర్లు శ్రీ కలపాల, శ్రీ పిన్నమనేని, నిన్న రాత్రి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు. శ్రీ కాకాని వెంకటరత్నం బసచేసిన కెనాల్ గెస్టు హౌస్ నుంచి వీరీ విషయం మంత్రి అంగీకారంతో ప్రకటించారు.

కరుణానిధి మంత్రివర్గంపై విశ్వాస ప్రకటన

తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

మద్రాసు, డిసెంబరు 12 : శ్రీ ఎం. కరుణానిధి నాయకత్వాన గల డి.ఎం.కె. మంత్రివర్గంపై విశ్వాస ప్రకటనను కోరే ప్రభుత్వ తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ నిన్న ఆమోదించింది.

సంస్థాకాంగ్రెస్, స్వతంత్రపార్టీలు వాకౌట్ చేసిన అనంతరం 172—0 ఓట్ల తేడాతో తీర్మానం ఆమోదించబడింది. మిగతా మూడు ప్రతిపక్షాలు సి. పి. ఐ, కాంగ్రెస్, అన్నా డి.ఎం.కె. నిన్న కూడా ఆసెంబ్లీని బహిష్కరించాయి.

—:o:—

సమ్మెను బలపరచే తాత్కాలికోద్యోగులపై ప్రభుత్వం చర్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 12 : సమ్మె వగైరాలలో పాల్గొనే తాత్కాలికోద్యోగులందరిపైన చర్య తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్నక్కడతెలియవచ్చింది. అలాంటి తాత్కాలికోద్యోగులందరిని ఒక కంట కనిపెట్టి చూస్తూ ఉండాలని, తక్షణమే చర్య తీసుకోవాలని శాఖాధిపతులకు, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఈ వరకే జారీ చేసి ఉంది.

సమ్మెను, బంద్ పిలుపును బలపరచే తాత్కాలికోద్యోగులందరిని డిస్మిస్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరింది.

144 సెక్షన్ ధిక్కరించి తెనాలిలో పెద్ద ఊరేగింపు

తెనాలి, డిసెంబరు 12 : ఇక్కడ 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, నిషేధాజ్ఞను ధిక్కరించి ముల్కీకి వ్యతిరేకంగా రెండువేల మందితో పెద్ద పూరేగింపు జరిగింది. ఈ పూరేగింపు తెనాలి తాలూకా రైస్ మిల్లర్ల కార్యాచరణసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైంది. దీనికి అనుబంధమైన అనేక వర్తక సంఘాలవారు కార్మిక సంఘాలవారు పూరేగింపులో పాల్గొన్నారు.

ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని, తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్‌లను కూడా రద్దు చేయాలని, లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సి. ఆర్. పి.ని, సైన్యాన్ని ఉపసంహరించాలని, పోలీసు కాల్పులలో మృతిచెందిన వారి కుటుంబాలకు తగిన పరిష్కారం చెల్లించాలని, కాల్పులను గురించి హైకోర్టు న్యాయమూర్తి న్యాయవిచారణ జరిపించాలని నినాదాలువ్రాసిన అట్టలకూడా పుచ్చుకుని పూరేగింపును శ్రీ కె. రోశయ్య (ఎం. ఎల్. సి) ఎస్. బి. కృష్ణారావు (తెనాలి తాలూకా రైస్‌మిల్లర్ల సంఘం కన్వీనర్) శ్రీ వేమూరుసుబ్బారావు శంఖంకార్యదర్శి నాయకత్వం వహించారు.

తాలూకాలోని రైస్‌మిల్లర్ల, వర్తకుల కార్మికులు, ప్రజలు కూడా పూరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంలో తెనాలితాలూకాలోని 40 బియ్యం మిల్లులు మొన్నకట్టివేశారు. పూరేగింపులో పాల

గంటల పంచాంగం

శ్రీవిరోధివనం. మార్గశిర శుద్ధ నవమి 1972 డిసెంబరు 13 బుధవారం శుద్ధ నవమి ప. 12–24, శతభిషం వ. 8–57, వర్జ్యం వ. 3–19 ల 4–55 కు.

డిసెంబరు 14 గురువారం శుద్ధ అష్టమి వ. 11–36, పూ.భా. వ. 8–53, వర్జ్యం సా. 6–10 ల 7–43 కు.

శివశంకర శంభుప్రసాద్,
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒదులే దుఃఖి దొమ్మరింగ న
నతవర యాత్రీయుము తన మనంబునకగు దా
నొరులకు నని సేయుకుమికి
పరాయణము వరము ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీవిరోధివనం. మార్గశిర శుద్ధ నవమి బుధవారం

అస్ట్రేలియాలో కొత్త ప్రభుత్వం

ఆసియా ఆగ్నేయ ప్రాంతంలోని దేశాలకి దగ్గరగా ఉండే అస్ట్రేలియా పాశ్చాత్య ప్రపంచానికి చెందినది. ఈ ప్రాంతంలోని దేశాలు ఇంచుమించు అన్నీ కొంతవర కయినా 'వెనుకబడిన' వర్గానికి చెందినవే; అస్ట్రేలియా మాత్రం సంపన్నమయిన ఖండం. 'మాతృదేశ' మనతగిన బ్రిటన్‌కి చాలా దూరంగా ఉండటంవేత, అస్ట్రేలియన్ ప్రజలలో పాశ్చాత్య ప్రపంచం పయిపు మరింతగా మొగ్గే ధోరణి ఉండటంలో ఆశ్చర్యం లేదు. వియత్నామ్ యుద్ధం విషయంలోకూడా అమెరికా విధానాలపట్ల అస్ట్రేలియా కొంత కాలం క్రితం అనుసరిస్తూ వచ్చిన విధానం ఈ ప్రాంతంలో ఇతర దేశాలు దీన్నే అనుసరించలేదు. అప్పటిలో కమ్యూనిస్టుచైనా అమెరికాకి పెద్ద శత్రువుగా కనపడేది. నేటి పరిస్థితులు వేరు. శ్రీ నిక్సన్ చైనాతో మైత్రి పెంచుకొనటానికి ప్రయత్నిస్తున్నారు; వియత్నామ్ యుద్ధం త్వరలో తగ్గిపోవచ్చు. కొత్త పరిస్థితులకి తగినట్లుగా అస్ట్రేలియా విధానాలు మారాలి. ఇటీవల అక్కడ జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పుకి అనుగుణంగానే ఉన్నాయనిపిస్తుంది. 23 సంవత్సరాల తరువాత అస్ట్రేలియాలో 'లేబర్' పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ పార్టీ నాయకుడు శ్రీ విట్లామ్ వ్యక్తిత్వం ఎన్నికలలో ఆయన పార్టీ గెలవటానికి తోడ్పడి ఉండవచ్చు కాని లేబర్ పార్టీ ప్రకటించిన విధానాలు పాత ధోరణులు చాలావాటికి భిన్నంగా వున్నాయి. అమెరికా విధానాలని బలపరచటమే అస్ట్రేలియా విధానం అనే అనుమానాన్ని తొలగించటానికి శ్రీ విట్లామ్ పార్టీ ప్రయత్నిస్తున్నది. అంతేకాక, దేశంలో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కొత్త ప్రభుత్వం ధైర్యంగా కొన్ని చర్యలు తీసుకొనవచ్చు; తీవ్రమయిన వామపక్ష విధానాలకి ఈ ప్రభుత్వం అంత మద్దత్తు ఇవ్వకపోవచ్చు; నగర ప్రాంతాల సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవచ్చు; విచక్షణ లేకుండా విదేశాల పెట్టుబడిని తగ్గించవచ్చు. అస్ట్రేలియా ప్రజలలో తమకొక ప్రత్యేకమయిన వ్యక్తిత్వం ఉన్నదన్న చైతన్యాన్ని పెంపొందించే విధానాలన్నీ వారి ఆదరణని పొందుతాయనటంలో సందేహం లేదు. అయితే కొత్త లేబర్ ప్రభుత్వం అస్ట్రేలియాలోకి అన్ని రంగుల, జాతులవారూ వలసకి వచ్చి స్థిరపడిపోవచ్చుననే సిద్ధాంతానికి మరికొంత అవకాశం కల్పిస్తారంటే నమ్మటం కష్టం. శ్వేతజాతులవారు పరిపాలించే దేశాలలో సాంఘిక న్యాయం అనే మాటకి అర్థం ఆ జాతివారికి వర్తించే పరిమిత మవుతున్నదేమో అన్న అనుమానం అక్కడి పరిస్థితులే కలిగిస్తున్నాయి. అసలు సాంఘిక వ్యాయానికి సంబంధించిన ఆలోచన, ఆచరణ పాశ్చాత్య సమాజాలలోనే ప్రారంభం అయిందన్న విషయం నిజమయినప్పటికి దక్షిణ ఆఫ్రికా, రొడీషియా వంటి దేశాలలో జరుగుతున్నదంతా ఆధునిక న్యాయసూత్రాలకి విరుద్ధంగా ఉంది. అస్ట్రేలియాలో ఆదిమ జాతివారు కొందరు ఉన్నారు. వారిపట్ల కొత్త ప్రభుత్వం అనుసరించబోయే విధానం భవిష్యత్తు ఎలాగ ఉంటుందో చూచించగలదేమో.

బీహారీ ముస్లిమ్‌ల ఉభయ భ్రష్టత్వం

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య సమరం జరిగినప్పుడు బీహారీముస్లిములు బెంగాలీలకు ద్రోహం చేశారు. వారు ఆ యుద్ధములో పాకిస్తానీ సైన్యంలో చేతులు కలిపారు. ఈనాడు ఇటు బంగ్లాదేశ్‌లోను, అటు పాకిస్తానులోను వారు ఎవరికీ అక్కర్లేకుండా పోయారు.

బీహారీ ముస్లిమ్‌లు భారత సంతతికి చెందినవారు. వారు పాకిస్తాన్‌ను తమ పవిత్ర భూమిగా పూహించుకుని ఎన్నో కలలు కన్నారు. తీరిపోని భ్రమలు పెట్టుకున్న ఫలితాన్ని వారు ఇప్పుడు అనుభవిస్తున్నారు.

వారికి మొదటి నుంచి భారతదేశం అంటే బొత్తిగా గిట్టదు. ఇటు స్థానిక జనాభాతో కలిసిపోవడం కూడా వారికి చేతకాలేదు. అందువల్ల వారు పాకిస్తాను సైనిక గవర్నర్లకు అభిమానపాత్రులైనారు.

1947 వ సంవత్సరంలో దేశ విభజన జరిగినప్పుడు సుమారు పదిహేను లక్షల మంది బీహారీలు తూర్పు బెంగాలుకు వలస వెళ్లారు. వారిలో చాలామంది డక్కా, చిట్టగాంగ్, ఖుల్నాలలో, ఉత్తర రైల్వే మండలంలో స్థిరపడ్డారు.

వారిలో చాలామంది బెంగాలీ భాషను నేర్చుకుని బెంగాలీలతో కలిసిపోయారు. వారు బెంగాలీలను పెళ్ళిళ్లు చేసుకున్నారు. బాంగ్లాదేశ్‌లో వారిప్పుడు హాయిగానే ఉంటున్నారు.

కాని ఐదు లక్షల ఏభై వేలమంది బీహారీలు పెద్ద సమస్యను తెచ్చి పెట్టారు. వారికి బెంగాలీ రాదు. వారు తమ పిల్లలను ఉర్దూ పాఠశాలల్లో చేర్పించారు.

వీరిలో చాలా మంది డక్కాలోని మహమ్మద్‌పూర్, మిరాప్‌పూర్ ప్రాంతాలలో, ఖుల్నాలోని ఖలీస్‌పూర్ ప్రాంతంలో, ఉత్తర బాంగ్లాదేశ్‌లోని సయ్యద్‌పూర్ ప్రాంతంలో నివసిస్తున్నారు.

ప్రస్తుతం వారిని అంతర్జాతీయ రెడ్ క్రాస్, సమితి సహాయ సంస్థలు చూస్తున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా వారి రక్షణకు తగు రక్షణ చర్యలను తీసుకున్నది.

మానసికంగా వారు ఇతరుల నుండి వెలివేయబడి ఉన్నారని, వారికి మానసిక చికిత్స అవసరమని వారి మధ్య పనిచేసిన బ్రిటిష్ సహాయ కార్యకర్త మిస్ జేన్ స్టాఫర్డ్ చెప్పారు.

వారు 'సరావరి అల్లా పరిపాలన' క్రింద జీవించడానికి భారతదేశాన్ని వదిలి పెట్టి వెళ్లిపోయారు. వారు తమను గురించి గొప్పగా పూహించుకుని తమను ప్రత్యేకంగా చూడాలని ఆశించారు. ఆ కారణంగానే వారు ప్రతి మానవ సమస్యపట్ల మార్క్సిస్టైన వైఖరిని అవలంబిస్తున్నారు.

అయితే బీహారీల పట్ల మానవతతో మెలగాలని, అప్పుడే వారి స్థితి నుండి బైట పడగలరని మిస్ స్టాఫర్డ్, ఆమెతోటివారు భావిస్తున్నారు.

బీహారీలకు బెంగాలీ దేశే కేంద్రాలను ఏర్పాటు చేశారు. బీహారీలు తమ ఇరుకు నుండి బైటికి వచ్చి బెంగాలీ కుటుంబాలతో కలిసి మెలసి తిరగడానికి, ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశించడానికి ప్రోత్సాహం ఇస్తున్నారు.

ఈ కృషి సత్ఫలితాలను ఇస్తున్నది. చాలా మంది ఉర్దూ మాట్లాడే ప్రజలకు రైల్వేలలో పునరావాసం కలిగించారు. కొంతమంది జర్నలిజంలో ప్రవేశించారు. కొందరు తిరిగి వ్యాపారాలు మొదలు పెట్టారు.

ధనికులైన కొంతమంది బీహారీలు పాకిస్తాన్‌కు తప్పించుకుని పారిపోగలిగారు. కాని వారిలో ఎక్కువ మందిని పాకిస్తాన్ అక్కడ ఉండనివ్వక పోవచ్చును.

ఎందుకంటే—వారు తమకు 'పంచ్యే కామియత్' (పంచమజాతి) ప్రతిపత్తి కావాలంటున్నారు. వీరు పాకిస్తానులోని బెంగాలీలను బంగ్లాదేశ్‌కు పంపించి అచటి ఉర్దూ మాట్లాడే జనాభాను పాకిస్తానుకు తెచ్చుకోవాలని కోరుతున్నారు.

'పంచ్యేకామియత్'ను సమర్థిస్తున్న వారిలో వివిధ పార్టీలవారు ఉన్నారు.

కరాచీలో ఉండిపోయిన బెంగాలీలపై వీరు అత్యాచారాలు సాగిస్తున్నట్టు డక్కాకు వార్తలు వస్తున్నాయి.

బాంగ్లాదేశ్‌లోని ఉర్దూ మాట్లాడే ప్రజలను తెచ్చుకోవాలన్న తొందర శ్రీ భుట్టోకు లేదు. ఇటు సింధీలకు కరాచీలోని బెంగాలీ లందరినీ వెళ్ళగొట్టడం ఇష్టం లేదు. సింధీలకు బెంగాలీలతో ఎప్పుడూ సహృద్భావంతో కూడిన సంబంధాలు ఉంటూ వస్తున్నాయి.

ఇదిలా ఉండగా బీహారీలు కావాలనుకుంటే బాంగ్లాదేశ్‌లో ఉండటానికి వారికి ఎంచుకునే అధికారాన్ని బాంగ్లాదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.

కాని వారు బాంగ్లాదేశ్‌ను ఎంచుకోకపోతే వారు డక్కా ప్రభుత్వానికి కాదు—అంతర్జాతీయ సమాజానికి బెదరగా తయారవుతారని డక్కాలోని అధికారులు నొక్కి చెబుతున్నారు. (ఆసియా ఫీచర్స్)

—నెహల్ అదిల్.

మా ఊరి సమస్య

గుంజన పంతెన

మా ఊరినుంచి రాజంపేటకు పోయేదారిని గుంజన అనే నది పారుతుంది. ఇది పొంగినప్పుడు బస్సులకు నష్టము, ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతుంది. పంతెన అవసరం.

బి. ఎస్. అబ్దుల్‌ఖహీర్, చిట్వేలు పోస్టు,
బి. ఎస్. రసూల్‌కుమారుడు కడప జిల్లా.

సెకండరీ గ్రేడు - నల్లబల్లలు

(10 రూ. బహుమతి పొందిన లేఖ)

మా పాఠశాలలో ఒక్క సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడయినా లేడు. నల్లబల్లలూ లేవు.

పిల్లలుమాత్రం 150 మంది వస్తూ ఉంటారు.

టి. ఎస్. చలమ్, బొబ్బిలి తాలూకా,
కారాడ, పయా పిఠిడి శ్రీ. కా. జి.

స్టాపు, షెల్టరు

ధనుశ్శేశ్వరం పేరు పొందిన ఊరు పి. డబ్ల్యు. డి. ఆఫీసులు, బారేజి ఆఫీసులు, స్టేట్‌బ్యాంక్ మొదలయినవి ఉన్నాయి. ఊరికి బస్సు స్టాపు, షెల్టరు లేవు.

కోడాటి నారాయణ, ధనుశ్శేశ్వరం,
పెయిలరు. యూ. గో. టి.
మెయిన్ రోడ్డు.

జూ. కా. కొరత

మా ఊరికి చుట్టుపక్కల మూడు కిలోమీటరుల దూరంలో నాలుగు పల్లెటూర్లు ఉన్నాయి. ఇక్కడి పేద విద్యార్థులు పట్టణం పోయి చదువలేక మానివేస్తున్నారు. మాకు జూనియరు కాలేజి కావాలి.

కొడాలి కునుమకుమారి, జమీ గొల్వేపల్లి
కొడాలి పుండరీకాక్షరావు గుడివాడలాలూకా
కుమార్తె. కృ. జి.

మన పుణ్యస్థలాలు

శ్రీకాకుళక్షేత్రం

ప్రాచీనకాలంలో ఆంధ్రుల రాజధానిగా ఉండిన శ్రీకాకుళం జిల్లా ముఖ్యపట్టుగా వుంటున్న శ్రీకాకుళం కంటె వేరైనది. ఇది కృష్ణాజిల్లాలో దివి తాలూకాకు చెందిన చల్లపల్లికి దగ్గరగా కృష్ణా నదికి తూర్పుతీరంలో ఉన్నది. క+ఆ కులం-అనే వ్యుత్పత్తిని తెలిపి, సప్తబ్రహ్మల చేతను వ్యాప్తమై ఉన్న క్షేత్రం గాబట్టి—కాకులమై — శ్రీకారంచేరి శ్రీకాకులమై — శ్రీకాకుళ మయిందని చెప్తారు. 'సిరికకొలను' దీని ప్రాచీన నామమని, అదే క్రమంగా మారిపోయి శ్రీకాకుళంగా అయిందనీ కొందరి ఊహ.

ఇక్కడి దేవుడు ఆంధ్ర విష్ణువు. అందువల్ల ఇది వైష్ణవ క్షేత్రమని గహించవచ్చు. ఆంధ్ర విష్ణువునకు ఆంధ్రనాయకుడనీ, ఆంధ్ర వల్లభుడనీ, శ్రీకాకుళనాథుడనీ, కాకుళేశ్వరుడనీ-ఇలాంటి, పేర్లు వాడుకలో ఉన్నాయి. ఆంధ్రదేశాన్ని పాలించిన శాతవాహన చక్రవర్తులలో ఒకరి పేర ఈ దేవుడు వెలసి ఉండవచ్చునని కొందరు అభిప్రాయపడుతున్నారు.

బ్రహ్మాండ పురాణంలో—
'అకార వాచ్యేన చయ
ద్విష్ణునా ధియతే సదా.
అథాంధ్రోఽభూ దయం దేశః
తదీశోఽ ప్యాంధ్రనాయకః'

అని, అకారం విష్ణువును తెలుపుతుందనీ, ఆయన వెలసి వుండే దేశం ఆంధ్రదేశమనీ, దానికి నాయకుడగుటవల్ల ఇక్కడి విష్ణువు ఆంధ్రనాయకుడయాడనీ తెలుస్తుంది.

బ్రహ్మాదులు విష్ణువును ఇక్కడే వుండాలని ప్రార్థించగా, ఆయన సమ్మతించి, యిక్కడే ఉన్నాడట! ఆంధ్రనాయకస్వామి నాగదేవభట్టారకు డనే బ్రాహ్మణుని యింట పుట్టినట్లు క్షేత్ర మాహాత్మ్యంలో ఉన్నది. స్వాయంభువనే మనువు కాలంలో శ్రీకాకుళ ప్రభువైన సుచంద్రుడనే రాజునకు కుమారుడుగా పుట్టి, ఈ స్వామి నిశంభుడనే రాక్షసుని సంహరించినట్లు బ్రహ్మాండ, స్కాందపురాణాలలో ఉన్నదట.

శ్రీనాథనుహాకవి, శ్రీ కృష్ణదేవరాయలు ఇక్కడి దేవుణ్ణి ప్రశంసించియున్నారు. ఇక్కడి క్షేత్రపాలకుడు మల్లికార్జునుడు. ఈ క్షేత్రంలో ఒక్క రాత్రి స్వామిని సేవించినా, ఆయన ప్రసన్నుడై భక్తుల కోరికలను నెరవేరుస్తాడట! అందువల్లనే ఆయనకు 'ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునుడు' అనే పేరు వచ్చింది.

—బులుసు వేంకటరమణయ్య.

గమనిక

శ్రీ మద్రామాయణ సుందర కాండను తాత్పర్య వ్యాఖ్యాన సహితంగా ధారావాహికంగా ప్రచురించడానికి నిశ్చయించాము. హనుమంతుడు లంకకు లంఘించిన పర్వదినమైన మార్గశిర శుద్ధ త్రయోదశి (18-12-72 సోమవారం) నుండి ఈ శీర్షిక వెలువడగలదు.

వ్యాఖ్యాత: శ్రీ యామిజాల పద్మనాభస్వామిగారు. —సం

ఆకాశవాణి

14-12-1972 గురువారం

హైదరాబాదు-ఏ

405.4 మీటర్లు.

ఉ: 6—00 వందేమాతరం 6—55 పాడి—పంట 7—30 సంస్కృత పరిచయం, 7—45 లలిత సంగీతం రవీంద్ర గేయాలు, 8—20 విజయ వాడవెళ 9—00 ప్రసార సమాప్తి.

మ: 12—05 నాగసుర మధురై మణి అయ్యర్, 1—10 చిత్రసీమ 1—30 రామ్నాడ్ కృష్ణన్ 2—10 ప్రసారసమాప్తి.

సా: 5—30 కె. ఎం. జేగ్ తుల్సీ 6—00 ఆం. వా. 6—30 గ్రామజక్షిణ్మి ఆనాటి నానుడులు, కథానిక, రసవ, సీలన్ దాంరావన్, 7—45 చిత్రసీమ 8—15 లలిత సంగీతం 8—30 చిన్న పిల్లలకు ఎన్నో జబ్బులు, వాటి నివారణ ప్రసంగం 8—45 జానపదగేయాలు 9—15 ఎ. కె. సి. పటరాజన్, క్లారినెట్ 9—30 అఖిలభారత రూపకం 10—00 రామ్నాడ్ కృష్ణన్ 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

217.4 మీటర్లు.

ఉ: 6—30 వందేమాతరం 7—05 లలిత సంగీతం 7—30 ఫిల్మ్‌గానె 8—10 చి. తమీమ 9—00 సంధ రాల్ ఘనాష్, నరోడ్ 9 30 ప్రసార సమాప్తి.

మ: 2—00 ఫిల్మ్‌గానె 2—20 ఫిల్మ్ గానె, 2—50 సుగం సంగీత్, సంధ్యా ముబర్జీ, ఎస్.కె. పోజా 3—02 ప్రసార సమాప్తి.

సా: 5—45 చిత్రసీమ 6—40 ఫిల్మ్ గానె, 7—05 హిందూస్థానీ సంగీతం 7—20 భారతదర్శిని 8—25 కె. ఎం జేగ్. 9—30 ఘజల్, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు.

ఉ: 5—55 వందేమాతరం 7—30 సంస్కృత పరిచయం, 7—45 సుబర్ణ సంగీత్, 8—20 దొండులూరి డి. నాగయ్య నాదస్వరం, 9—04 ప్రసార సమాప్తి.

మ: 12—05 వి. బి. కనకదుర్గ 1—20, చిత్రతరంగిణి 1—30 డి. నాగయ్య, నాదస్వరం 2—10 చిత్రతరంగిణి, 2—30 ప్రసార సమాప్తి.

సా: 5—30 హైదరాబాద్ ఎకె 8—30 లలిత సంగీతం 9—15 ఫిల్మ్ సంగీతం 9—30 అఖిలభారత రూపకం అమరజ్యోతి హైదరాబాద్ నుండి రిలే 10—00 వి. బి. కనక దుర్గ, 10—30 ప్రసారసమాప్తి.

మదరాసు-ఏ

416.7. మీటర్లు

ఉ: 5—55 వందేమాతరం 6—35 సంగీతామృతం మధురై ఎస్. కృష్ణన్, 7—00 తమిల్ మనం, 7—25 సంగీత మంజరి, 7—45 అరియక్కుడి రామానుజ అయ్యంగార్: గాత్రం 9—04 చిత్రగానం. 9—30 ప్రసార సమాప్తి.

మ: 12—04 విశాలాక్షి సూర్యనారాయణన్, 12—50 మెల్లిసై జి. కె. సుధ, 1—04 చిత్రగానం, 1.30 టి. పి. కైలాసం, గాత్రం 2—10 వాద్య గోష్ఠి 2—30 టి. కైలాసం, గాత్రం, 3.04 విశాలాక్షి సూర్యనారాయణన్ 3.30 ప్రసార సమాప్తి.

సా: 6—45 చిత్రగానం 8—04 కనక్కుడి ఆర్. వైద్యనాథన్: గాత్రం, వయొలిన్ 10—00 చిత్రగానం 10.30 ఇన్నిసై, 11—04 ప్రసార సమాప్తి.

మదరాసు-బి

211.3 మీటరు.

ఉ: 6—55 వందేమాతరం 8—20 ప్రసార సమాప్తి.

మ: 12—40 నాద్యసంగీతం 12—50 మద్రాస్ ఎకె 1—30 ప్రసార సమాప్తి.

సా: 6—30 మహిళా మండలి స్త్రీల కార్యక్రమము 8—25 అంజలి 11—00 ప్రసార సమాప్తి.

లక్కీ నంబర్

రెండు బండి రెండు బర్రెలు పరుగెడుతుంది. సమాంతర రేఖలు ఎన్నడూ కలవవు. ప్రపంచమంతా ఇలా ద్వంద్వాల మీదే నడుస్తుంది. ద్వంద్వం అంటే ఒకదానితో ఒకటి పొందనిది— కలవనిది. ఒకదానికొకటి విరుద్ధమయింది ద్వంద్వం.

ఈ ద్వంద్వాలు విడివిడిగా— దేనికది ఉన్నంతవరకూ ఎంత సౌఖ్యం ఉందో, అవి కలియటం వల్ల అంత ముప్పుంది. మన ఒక్కదీ శాస్త్రాల్లో, అత్రాపీడపడుతుంది ఆయుర్వేదం. ఆయుర్వేదంలో వాత, పిత్త, శ్లేష్మాలు మూడూ ముఖ్యమయిన రోగ లక్షణాలు. ఇందులో ఏ రెండు కలిసి ప్రకోపించినా, రోగికేకాదు— వైద్యం చేసే వైద్యుడి క్కూడా ప్రాణాంతకం అవుతుంది. ఇదే ద్వంద్వం.

లోకంలో ఒకడు చెడితేగాని మరొకడు బాగుపడడు— ఇది కోర్టు పక్షులకు వర్తించే సూత్రం. కోర్టులో ఒక పక్షం జయం పొందితే, రెండో పక్షానికి అపజయం తప్పదు. అప్పీలు చేసుకు పై కోర్టు తెలితే— రెండో పక్షానికి గెలుపయితే మొదటి పక్షానిది ఓటమి. ఉభయులకూ ఒప్పుదలయితే అది రాజీ. రాజీ ద్వంద్వాతీతమయింది. రాజీ పడే సంతే వుంటే ఈ కోర్టులు, లాయర్లు, లాయరు గుమాస్తాలు, వాయిదాలు, సాక్షులు, జడ్జీలు, లోపాయికారీలు, పైకోర్టులు, అప్పీళ్లు— ఇవన్నీ, ఎందుకూ దండగ?

ఇలాగ్గానే— ఇందిరాగాంధీకూడా ఇప్పుడు ఇరుకున పడింది. ముల్కీ నిబంధనల సమస్య రాజకీయ కయ్యాలూ, కోర్టు గొడవలే కాదు, మత విషయాలూ అంతే. దొందమే.. ఒకళ్లకి అమృతమయింది ఇంకొకళ్లకి విషం. అమావాస్య తమిళులకి అమోఘమయిన సుదినం. ఎటువంటి శుభకార్యమయినా అమావాస్య నాడయితే, మరి పంచాంగం కూడా చూడనక్కర్లే—వాళ్లకి. అదే అమావాస్య మనకి చెడ్డరోజు, గడ్డు రోజు. తర్పణాలు విడవటానికి తప్ప మరెందుకూ పనికిరాదు ఆ రోజు. మనకి వాళ్లకీ అంత వ్యత్యాసముందా?—

పద్దెనిమిది సంఖ్య ముస్లిములకు బద్ధ శత్రువు. అ అంటే తలచుకుంటే వాళ్లు ఛీ— థూ అని అసహ్యించుకుంటారు. దానివల్ల ఎంతో కీడుందని భయపడతారు. ఒక జాతికే ప్రబల అపకారిగా, ఎంతకీ తెగక కక్కలేక మింగలేక తెలంగాణా పరంగా — అంటే ఆంధ్రులకి ప్రతికూలంగా ఏదో చెప్పి, మీ రిద్దరూ అన్నదమ్ములూ, ఎలాగయినా రాజీపడండని నూరిపోస్తూంది.

అనామక ఆంధ్ర సాహిత్యం

—ఋషిరామ

కనబడే ఈ పద్దెనిమిది మనకెంత అచ్చి వచ్చిందో లెక్కలతో నవో రుజువు చెయ్యగలం.

మన వేదవ్యాసుడికి 18 అంటే అంటే ఎంతో మక్కువ. మనకి పురాణాలు పద్దెనిమిది. పురాణాలే కాదు, ఉపపురాణాలు కూడా పద్దెనిమిదే. మహాభారతంలో, పర్వాలు పద్దెనిమిది. భగవద్గీత అధ్యాయాలు పద్దెనిమిది. అవన్నీ అలాగుంచండి. కురుక్షేత్ర యుద్ధం— మహాయుద్ధం ఎన్నాళ్లు జరిగింది? పద్దెనిమిది రోజులు. ఆ మహాసంగ్రామంలో ఇరువక్కలా పాల్గొనిన సేనలు పద్దెనిమిదిదేనే అక్షౌహిణులు.

అది పురాణ పరంగా. అదే మాదిరిగా అత్మ పరంగా మన మానవ శరీరంలో పద్దెనిమిది రుత్విక్కులున్నాయి.

అన్నట్టు— వినాయక చవితితో ప్రారంభమయిన— మన ఈ 'అనమ్రగ ఆంధ్ర సాహిత్యం' అనే శీర్షిక కింద ఇది పద్దెనిమిదో వ్యాసం.

ఈ సంగతి మనస్సుకి తట్టగానే— వ్యాసుడి దృష్టి పద్దెనిమిది సంఖ్య మీదికి పోయినట్టు, నా ధ్యాస అంతా వ్యాసభగవానుడి ప్రతిభ మీదికి మళ్లింది. వ్యాసుడ్ని గురించి అనుకుంటున్నప్పుడు, ఆయనకు ప్రీతి పాత్రమయిన సంఖ్య పద్దెనిమిది— అష్టాదశ గురించి చెప్పకపోతే ఎలా?

కనక— పద్దెనిమిదికి ప్రత్యేకత ఇవ్వటం నా 'గొప్ప పుస్తకం'లో నియమంగా పెట్టుకున్నా.

పద్దెనిమిది పర్వాలు, పద్దెనిమిది పురాణాలు, పద్దెనిమిది ఉపపురాణాలు, పద్దెనిమిది రుత్విక్కులు, పద్దెనిమిది సంఖ్య మీదికి పోయినట్టు, నా ధ్యాస అంతా వ్యాసభగవానుడి ప్రతిభ మీదికి మళ్లింది. వ్యాసుడ్ని గురించి అనుకుంటున్నప్పుడు, ఆయనకు ప్రీతి పాత్రమయిన సంఖ్య పద్దెనిమిది— అష్టాదశ గురించి చెప్పకపోతే ఎలా?

కనక— పద్దెనిమిదికి ప్రత్యేకత ఇవ్వటం నా 'గొప్ప పుస్తకం'లో నియమంగా పెట్టుకున్నా.

దినఫలం

13-12-1972 బుధవారం

ఈ సం. 1894 మార్గశిర మాసం 22

నూతన వ్యవహారాలకు

డిశంబరు 13 బుధవారం— మధ్యాహ్నం గం. 12—24 వరకు రిక్త పంచమి. తరువాత పంచమి కాదు. ఉదయం గం. 8—57 వరకు నక్షత్రం పంచమి. తరువాత పంచమి కాదు.

14 గురువారం— రిక్త పంచమి కాదు. ఉదయం గం. 8—53 వరకు నక్షత్రం పంచమి కాదు. తరువాత పంచమి.

ప్రయాణాలకు

డిశంబరు 13 బుధవారం— మధ్యాహ్నం గం. 12—24 వరకు రిక్త పంచమి. తరువాత పంచమి కాదు. ఉదయం గం. 8—57 వరకు నక్షత్రం పామాన్యం మానసయోగం పంచమి. తరువాత పంచమి కాదు. పద్మయోగం పంచమి.

14 గురువారం— రిక్త పంచమి కాదు. ఉదయం గం. 8—53 వరకు నక్షత్రం పంచమి కాదు. మృగర యోగం పంచమి కాదు. (తరువాత సామాన్యం.) చత్ర యోగం పంచమి.)

మేషం:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహకారంతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి లాభిస్తుంది. ఆశ్వని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం:— మీకు ముప్పుందు కలియాగించగల పరిచయాలు ఏర్పడుతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. పూర్వా కార్యాలు చేస్తారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఇబ్బందులన్నీ దేవుడే ఒక విధంగా దయ్యి చేతికి వస్తాయి. బంధు మిత్రులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. పుష్యమి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం:— వృత్తిలో పాటిదారిపోటీ తగ్గుతుంది. సహకారంలో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విదేశ బాలకేళ్లల్లో పాల్గొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మూలా నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:— భాగ స్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. సహకార వ్యవహారాలు బాగుంటాయి. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం:— మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవప్రాప్తి బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య:— మీ కార్యక్రమాల్లో చికాకులు తొలగుతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి అవకాశాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రేవతి నక్షత్ర జాతకులకుమాత్రం కొంచెం బాగుంటుంది.

తుల:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవప్రాప్తి బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:— మీ మంచితనాన్ని కొన్నివ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. వైద్య నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:—వృత్తిలో పాటిదారిపోటీ తగ్గుతుంది. సహకారంలో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విదేశ బాలకేళ్లల్లో పాల్గొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మూలా నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం:— భాగ స్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. సహకార వ్యవహారాలు బాగుంటాయి. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం:— మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవప్రాప్తి బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం:— మీ కార్యక్రమాల్లో చికాకులు తొలగుతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి అవకాశాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రేవతి నక్షత్ర జాతకులకుమాత్రం కొంచెం బాగుంటుంది. —సుహాసి

ఇదేనా ప్రజాస్వామ్యం

అయ్యా, ప్రజానీకాన్ని నిరుద్యోగ సమస్య, అధిక ధరలు కబళిస్తున్న ఈ తరుణంలో "ముల్కీ సమస్య" దాని పరిష్కారం మరింత కుంగదీసినది. ఇక్కడున్న ఉద్యోగులకే, డాక్టర్లకు కూడా పాసయిన 2, 3 సంవత్సరాల తరువాత కూడా ఉద్యోగాలు రావడం లేదు. ఇక అక్కడవున్న ఆంధ్ర ఉద్యోగులను కూడా ఇక్కడికి తగిలేస్తే మరి పిల్లందరికి పూపిడి ఏది? వేలువేలు డబ్బుపోసి చదివి కూడా ఉద్యోగాలు లేక ప్రజలు బాధ పడుతూ వుంటే మంత్రులు తమ తమ టూర్ఖర్చుకోసం లక్షలు, లక్షలు తగలేసి, తమవంటి ప్రజలకు కనీసపు అవసరాలు కూడా తీరలేదని ఎప్పుడైనా ఆలోచిస్తారా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఆంధ్రుల ఆశలను ఆడియాసలు చేసిన ఆంధ్ర మంత్రులు ఇప్పటికైనా కళ



'ప్రత్యేక ఆంధ్ర' ను కోరుతూ, లక్ష్మపైచిలుకు ప్రదర్శకులతో గుడివాడ పట్టణంలో 8 వ తేదీన జరిగిన పెద్ద ఊరేగింపు.

విజయవాడలో అపూర్వప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

జబార్జనరావు, వల్లపోతు శ్రీరామమూర్తి, గెల్లి శ్రీరామాంజనేయులు కృష్ణసెట్టి వెంకటేశ్వర్లు.

హోటల్ యజమానుల సంఘం శ్రీ రామారావు, పట్టణ కార్యాచరణ సమితి విద్యార్థులసంఘాలుఆంధ్రసేన, వైద్యనాథ్యాయ వాద సంఘాలు, ఆడిటర్స్, మెషిన్ మర్చంట్స్ ఇతర కార్మిక ఎన్. జి. ఒ. సంఘాలు మరియు బాలబాలికలు వయోవృద్ధులు ఏకమైనారు. "డవున్ డవున్ ముల్కీ, పి. వి." గో బ్యాక్ సి. ఆర్. పి. అన్న నినాదాలు ప్రతివారి నోటివెంట మంత్రులు రాజీనామా చేయాలి ఆంధ్రా నుంచి తెలంగాణా వేరు చేయాలి అన్న అట్టరే ప్రతిచోట, ప్రతి శకటం మీద, ప్రతిఇంటిమీద జెండా.

ఆంధ్రరాష్ట్రం వచ్చిందా !

"ఆంధ్ర రాష్ట్ర మొచ్చిందా?" అంటున్నాడు సోడాలమ్మే 15 సంవత్సరాల బాలుడు ఒకడు . . . అవును వచ్చింది . . . పోయిన 5 వ తేదీనాడు అంటున్నాడు మరొక విద్యార్థి.

శకటాల తోరణం

50 కార్లు, 100మోటారుస్కూటర్లు, మోటారుసైకిళ్లు,40 లారీలు, 125 సిటీ బస్సులు, టూరిస్టుబస్సులు, 40 టాంకర్లు, వేలాది సైకిళ్లు, ఆటోలు, "జై ఆంధ్ర జైత్ర యాత్రగా" ఈ సంరంభంలో ఈ ఉద్యమంలో పాల్గొన్నాయి.

రోజుకొక సంఘంగా కొన్ని వందల సంఘాలు పూరేగిన దరిమిలా నేడందరూ ఏకమై తిరిగారు. పట్టణం చిన్నదైపోయింది రోడ్లు పొట్టివై పోయాయి.

సంస్థలన్నీ భాఫీ

ఇది ఇలా ఉండగా వార్తాపత్రికలు కార్యాలయాలు తప్ప తతిమ్మా అధికార, అనధికార సంస్థలన్నీ భాఫీ. పూరేగింపులో ఈ సంస్థలన్నీ పాల్గొన్నాయి.

100 రాజకీయేతర సంస్థలు

విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ది బెజవాడ జ్యూవెలర్స్ అండ్ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, ది కంట్రీ బుబాకో మర్చంట్స్ అసోసియేషన్, ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ మెషినరీ మర్చంట్స్ అసోసియేషన్, ది ఆంధ్రా స్టేట్ గన్ని ట్రేడర్స్ అసోసియేషన్, విజయవాడ ఎలెక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్, విజయవాడ పెంయిట్స్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ బియ్యం వర్తకుల సంఘం, ది రైస్ మర్చంట్స్ అసోసియేషన్, ది ఆంధ్ర ప్రొడ్యూసర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్, ది స్టేషనరీ అండ్ ఫ్యాన్సీ గూడ్సు మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ డై అండ్ కెమికల్ మర్చంట్స్ అసోసియేషన్, ది బెజవాడ రిటైల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, ది కిరాణా మర్చంట్స్ అండ్ కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ గ్రెయిన్ మర్చంట్స్ అసోసియేషన్, ది ఆంధ్రప్రదేశ్ ఐరన్ అండ్ స్టీల్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ జాగేరీ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ ఆనియన్ మర్చంట్స్ అసోసియేషన్, శ్రీ కనకదుర్గా గ్రౌండ్‌నట్ ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ జ్యూట్ మర్చంట్స్ అసోసియేషన్, బెజవాడ కమర్షియల్ అసోసియేషన్, ది ఫెడరేషన్ ఆఫ్ కమర్షియల్ అసోసియేషన్, విజయవాడ ఫైనాన్షియర్స్ అండ్ షేర్ బ్రోకర్స్ అసోసియేషన్, విజయవాడ ఫ్రెష్ ఫ్రైట్ డీలర్స్ అసోసియేషన్, ది టెక్స్‌టైల్ బండెల్స్ ఏజెంట్స్ అసోసియేషన్, ది ఆంధ్ర ఐరన్ అండ్ స్టీల్ రిజిస్టర్డ్ స్టోర్ హోల్డర్స్ అసోసియేషన్, శ్రీ సత్యనారాయణస్వామి కూరగాయల, చిల్లర వర్తక సంఘం, కారేశ్వరరావు మార్కెట్ రిటైల్ కిరాణా అండ్ జనరల్ మర్చంట్స్ సంఘం, విజయవాడ కోకొనట్ డీలర్స్ అసోసియేషన్, విజయవాడ ఫ్రూట్ కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ పెట్రోల్ అండ్ హైస్పీడ్ డీజెల్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్, క్రిష్ణా వెస్ట్ అండ్ ఎగ్గెట్స్ అసోసియేషన్, విజయవాడ నకొడా గ్రాక్సెడాల్స్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ కైన్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్,

చంద్రగ్రహములలో వెల్లివిరిసిన ఉత్సాహం

హోస్మాన్, డిసెంబరు 12: చంద్రోపరితలంపై నిన్న రాత్రి దిగి ఆడుతూ పాడుతూ కేరింతాలుకొట్టిన చంద్రగాములు యూజాన్ సెర్నాన్, జాక్ స్మిత్‌లకు కాలం గడచిపోతున్నట్లు, ప్రాణవాయువు అర్భరుపోతున్నట్లు తెలియ రాలేదు.

ఆపోలో 17 యాత్ర కమాండర్ సెర్నాన్ చంద్రోపరితలంపై నుంచి 2.5 మీటర్ల డ్రిల్ ట్యూబ్‌ను లాగడానికి ప్రయత్నించినప్పుడు అనుకున్నదానికన్న హెచ్చుగా ప్రాణవాయువు వాడినట్లు తెలిసిన తర్వాత, భూమిపై అధికారులు చంద్రగాముల చంద్రమండలంపై గడపవలసిన 7 గంటల కాలంలో 15 నిముషాల కాలాన్ని తగ్గించారు.

చంద్ర శకటం "ఛాలెంజర్" సమీపాన ప్రయోగాల పరంపర ప్రారంభించడంలో ఎదురైన యిబ్బందువల్ల చంద్రగాములు తమ పనివిషయంలో దాదాపు 40 నిముషాలు వెనుకబడ్డారు.

జాక్‌స్మిత్ చంద్రమండలంపై దిగిన తొలి శాస్త్రవేత్త. భూగర్భ శాస్త్రజ్ఞులకు స్వర్గతుల్యమైన చంద్రోపరితలంపై ఆయన హుషారుగా గంతులు వెయ్యడం ఆయన ధరించిన దుస్తులు పదే పదే వేడెక్కిపోవడం జరిగింది.

తాము పల్లెంపంటి గోతిలోదిగామని సెర్నాన్ భూమిపైన అధికారులకు తెలియజేశాడు. ఉపరితలం మెత్తగా వుంది. తన కాలు 8 నుంచి 10 అంగుళాలు లోపలికి దిగబడిపోయిందని సెరాన్ తెలియజేశారు.

గులాబి చాయ గల బండలు కనిపిస్తున్నాయని స్మిత్ తెలిపాడు.

చంద్రోపరితలంపై చంద్రగాముల కార్యక్రమం టెలివిజన్‌లో ప్రసారానికి ఏర్పాట్లు జరగలేదు. ఆపోలో కార్యక్రమం ప్రారంభమైన తర్వాత ఇలా చేయడం ఇదే తొలిసారి.

"రోదసిలో ఏకాకి"

చంద్రగాములిద్దరూ చంద్రోపరితలంపై దిగుతూంటే వారితో వెళ్లిన రోన్‌ఇవాన్స్ చోదన నౌక అమెరికాలో "రోదసిలో ఏకాకి"గా మిగిలిపోయాడు.

యూజన్‌సెర్నాన్, జాక్‌స్మిత్ భారతీయ కాలమాన ప్రకారం నేటి ఉదయం 1.25 గంటలకు చంద్రోపరితలంపై చాలెంజర్ చంద్రనౌకమీద దిగారు. చంద్రమండలంపై వారి అవతరణ ఎట్టి ఒడుదుడుకులు లేకుండా ఖచ్చితంగా అనుకున్న ప్రకారం జరిగింది.

చంద్రమండల పరిశోధనకు అమెరికా తలపెట్టిన అపోలో కార్యక్రమంలో అపోలో17 ఆఖరుది.

ఆకాశవాణి పక్షపాత వైఖరి

కర్నూలు విద్యార్థుల నిరసన

కర్నూలు, డిసెంబరు 12 : ప్రధాని పథకం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి చర్చించడానికి జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కర్నూలు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. రమురామిరెడ్డి, ఆత్మకూరుపంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. నాగలక్ష్మిరెడ్డిలు, జిల్లా పరిషత్ అధ్యక్షుడైన శ్రీ లక్ష్మీకాంతరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

కర్నూలు విద్యార్థి కార్యాచరణ సంఘం నిన్న సమావేశమై రాష్ట్రాన్ని పోలీసు శిబిరంగా మార్చినందుకు ప్రభుత్వాన్ని విమర్శించింది. ఆంధ్రప్రాంత వార్తలను ముఖ్యమైన వాటిని కూడా ఆకాశవాణి ప్రసారం చేయడం లేదని వీరు ఖండించారు. (స్వ. వి)

రాయలసీమ పట్టణాలలో మంత్రుల పర్యటన

హైదరాబాద్, డిశంబరు 12: రాష్ట్ర మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పి. జనిరెడ్డి, పౌరసరఫరా శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మునుస్వామి డిశంబరు 12న కర్నూలు, నంద్యాల, ప్రొద్దుటూరు, కడప నందర్శించిన మీదట డిశంబరు 13న రాయచోటి, తిరుపతి, ఆ తరువాత 14న చిత్తూరు, మదనపల్లి, అనంతపురం, కర్నూలు వెళ్లి 15వ తేదీకి రాజధానికి తిరిగి చేరుకొనెదరు.

పాదిలిలో ఎన్. జి. వోల సమ్మె

ప్రకాశంజిల్లా పాదిలి తాలూకా ఎన్. జి. ఒ. లు, నాల్గవ తరగతి సిబ్బంది, పంచాయితీ సమితి, జిల్లాపరిషత్, గ్రామపంచాయితీ ఉద్యోగులు సమ్మెలు చేస్తున్నారు. ముల్కీని, తెలంగాణా ప్రత్యేక బడ్జెట్‌ను రద్దు చేయాలని తీర్మానించారు. న్యాయమైన కోర్కెల సాధనకు ఉద్యోగులు సమైక్యంగా ఉండి, ఎలాంటి త్యాగాలకయినా సిద్ధం కావాలని కూడా తీర్మానించారు.

చీరాల తాలూకా కాఫీసుపై జై ఆంధ్ర పతాకం ఆవిష్కరణ

—సత్యాగ్రహుల అరెస్టు

(స్వకీయ విలేఖరి)

చీరాల, డిశంబరు 12 : చీరాల తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహంచేసిన మాజీ కౌన్సిలర్ శ్రీ కె. వెంకట్రావు, స్వాతంత్ర్య యోధుడు శ్రీ ఎన్. జగన్నాథరావు, ప్లీడరు గుమాస్తా శ్రీ సిహెచ్. సత్యనారాయణరావు సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ బి. అయ్యప్ప రెడ్డి శ్రీ కె. నాగేశ్వరరావును నిన్న అరెస్టు చేశారు. తాలూకా కార్యాలయం పై సత్యగ్రహులు జై ఆంధ్ర పతాకను ఎగుర వేశారు. వీరు కేంద్ర రిజర్వు పోలీసులను ప్రక్కకు నెట్టి ఆఫీసు భవనంపై జండాలు ఎగుర వేశారు.

శ్రీ జి. చంద్రశేఖరరావు నాయకత్వాన ఒంగోలుజిల్లా నెయిట్‌లిస్టర్స్ సంఘ సభ్యులు ప్రత్యేకాంధ్రను కోరుతూ పూరేగింపు జరిపారు.

విశాఖలో 144 వ సెక్షన్ పొడిగింపు

విశాఖపట్టణం : విశాఖపట్టణంలో 144వ సెక్షన్‌ను మొట్టమొదటి సారి మరో 15 రోజులు పాటు పొడిగిస్తూ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు జారీ చేశారు.

సభ అంతా గందరగోళంగా తయారయింది. రాత్రి 11 గంటల వరకు వాగ్యుద్ధం సాగింది. విద్యార్థులు కోపోద్రేకంతో గాజుల దండను పసుపు కుంకుమలను శ్రీ కొమ్మారెడ్డికి బహూకరించారు. చివరకు పలువురి బతిమిలాడిపై శ్రీ కొమ్మారెడ్డి ఇక్కడి ప్రజలు ముల్కీ రద్దు కావాలని కోరుతున్నారని, సంయుక్త ప్రధానికి తెలియజేస్తానని తెల్పుతూ ప్రధానికి టెలిగ్రాం ఇచ్చారు. (స్వ. వి.)

కొమ్మారెడ్డి ఘెరావో

5 వ పేజీ తరువాయి

వారు.

అంత శ్రీ కొమ్మారెడ్డి తాను ప్రజాభిప్రాయాన్ని అమోదింపజేయడానికి కృషి చేయగలనని, లాభి తాము మాత్రం పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని అన్నారు. అంత సభలో ఆందోళన జయజయ ధ్వనులు చేరింది. శ్రీ కొమ్మారెడ్డి పార్లమెంటు సభ్యత్వానికి, కుమారి కళావతి కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేయాలని కోరుతూ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ నేరెళ్ల రాజా, పలువురు విద్యార్థి నేతలు పట్టుబట్టారు. కాని శ్రీ కొమ్మారెడ్డి, కుమారి కళావతి అందుకు అంగీకరించలేదు. దానితో

బాపట్లలో డాక్టర్లు, లాయర్లు, కళాశాలల ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పన్నుకులు మామూలుగా ముల్కీ రూల్సుకు వ్యతిరేకంగా శుక్రవారం జరిపిన ఊరేగింపు దృశ్యం.

కర్నూలులో హర్తాల్ బంద్

("స్వకీయ విలేఖరి")

కర్నూలు, డిసెంబరు 12 : కర్నూలు పట్టణంలో నేడు సంపూర్ణంగా బంద్ జరిగింది. ప్రజా జీవితం స్తంభించిపోయింది. పాఠశాలలు నిర్మానుష్యంగా వున్నాయి. రాయలసీమలో తమ పర్యటనకు నాందిగా నేడిక్కడకు వచ్చిన మంత్రులు శ్రీయుతులు బసిరెడ్డి, మునిస్వామి, ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ షంషీర్‌బేగ్, శాసనసభ్యులు శ్రీయుతులు రహమాన్‌ఖాన్, ఎం. శేషన్న, ఆత్మకూరు పంచాయితీ సమితి సభ్యుడు శ్రీ జి. నాగలక్ష్మీరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామయ్య, శ్రీ ఎం. సి. సుభాకర్‌లతో సమావేశాలు జరిపారు.

వారు స్వేచ్ఛగా ఒకరి అభిప్రాయాలను మరొకరికి చెప్పుకున్నారు. రాజీనామా చేసిన మంత్రులు చక్కని సమైక్యంగా నిలవాలని వారందరూ నిర్ణయించుకున్నారు.

రాజీనామాచేసి తిరిగి ఎన్నికలకు నిలబడాలి

కర్నూలు, డిసెంబరు 12: అధికారులు కేవలం కాంగ్రెసుశాసనసభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోవడమే గాకుండా ప్రధాని పంచసూత్ర పథకంపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని ఆత్మకూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ జి.నాగలక్ష్మిరెడ్డి అన్నారు.144వ సెక్షను,సి.ఆర్.పి. ఉన్నతరుణంలో స్వేచ్ఛగా తెలుసుకోలేకున్నారు.

ముల్కీ నిబంధనలపై అభిప్రాయం వ్యక్త పరచిన శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా చేసి ఈ ముఖ్య సమస్యపై తిరిగి ఎన్నికలలో పోటీచేయాలన్నారు. (స్వ.వి.)

కడప ఎన్. జి. వో. నాయకుని ప్రకటన

రాష్ట్ర ఎన్.జి.వో.ల సంఘం కడపజిల్లాశాఖ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, జిల్లా కలెక్టర్, జిల్లా ట్రెజరీ, జిల్లా పోలీసు, సహకార, వ్యవసాయ, వైద్య, విద్యుచ్ఛక్తి కార్యాలయాల సిబ్బంది స్వచ్ఛందంగా బయటికి వచ్చేస్తున్నారని, సమ్మె ఉధృతంగా సాగుతున్నదని తెలియజేశారు. నేటినుంచి సమ్మెలో చేరాలని పంచాయితీరాజ్య ఉద్యోగుల సంఘం నిర్ణయించుకున్నది.

మంత్రులకు అభినందన

ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల సంయుక్త కార్యాచరణసంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. రామారావు, కోశాధికారి శ్రీ వో. ఆర్. రెడ్డి యిక్కడ ఒక ప్రకటన చేస్తూ రాజీనామాలు సమర్పించిన మంత్రులను అభినందించి, రాష్ట్ర విభజన అత్యవసరమని విజ్ఞప్తి చేశారు. ఇతర మంత్రులు వెంటనే రాజీనామా యివ్వాలని, లేకపోతే ఆంధ్రలో వారికి స్థానం వుండదని వారు హెచ్చరించారు. ఆంధ్రుల కోర్కెను అంగీకరించవలసిందని వారు ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణాలోని విద్యార్థులు, ప్రజలు లక్కడి ఆంధ్రులను అవమానించేబదులు తమ కోర్కెల సాధనకు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని వారు కోరారు.

ఎన్. జి వోలతోపాటు సమ్మె కొనసాగించాలి

నాల్గవతరగతి ఉద్యోగులకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 12 : మూడున్నర కోట్లమంది ఆంధ్రప్రాంతప్రజలన్యాయయుతమైన హక్కుల సాధన కొరకు నాల్గవ తరగతి ఉద్యోగులు ఎంతో దీక్షగా సమ్మెలో పాల్గొంటున్నందుకు వారందర్నీ అభినందిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. భద్రయ్య ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఎన్. జి. వోలు అనుసరిస్తున్న కార్యక్రమంలో వారితోపాటు పాల్గొన నందిదనీ, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందనీ నాల్గవ తరగతి ఉద్యోగులందరకూ శ్రీ భద్రయ్య విజ్ఞప్తి చేశారు. 12వ తేదీన ఒక రోజు సమ్మె చేయాలని ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్లు చేసిన నిర్ణయం వలన ప్రాంతీయాం మీద ధైర్యం వృద్ధి చెందగలదనీ, వారు ఎన్. జి. వోలు తదితర ఆంధ్ర ఉద్యోగులతోపాటు సమ్మె కొనసాగించవలెనని విజ్ఞప్తి చేస్తున్నామనీ ఆయన పేర్కొన్నారు.

సమ్మె పరిస్థితిని సమీక్షించుటకు నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ కార్యవర్గం, గుంటూరులో ఈ నెల 14 న సమావేశం అవుతుందని, దానికి అన్ని జిల్లా విభాగాల అధ్యక్షులు, లేక కార్యదర్శులు, హాజరు కావాలనీ, యిది చాలా ప్రాముఖ్యం వున్న సమావేశం కాబట్టి ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యం వుండాలనీ అభ్యర్థించారు.

జంటనగరాలలోని ఆయా డైరెక్టరేట్‌లలో ఎన్. జి. వోల తోపాటు ఆంధ్ర ప్రాంతపు నాల్గవ తరగతి ఉద్యోగులుకూడా సమ్మె కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ఉద్యమం : సచివాలయం ఉద్యోగుల సంఘీభావం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12 :

ఆంధ్రప్రదేశ్ సచివాలయం స్టెనోగ్రాఫర్ల సంఘం కన్వీనరు శ్రీ మూర్తి ఆంధ్ర సచివాలయ రాష్ట్రీయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం.ప్రసాదరావుచేసిన పత్రికా ప్రకటనలో సెలవుపెట్టిన సచివాలయం, సాధారణ పరిస్థితిని నెలకొనముందు నిన్న సమావేశాన్ని, ఆంధ్ర ప్రాంతం ప్రజలు తమ హక్కుల కోసం నేటి నుంచి ప్రారంభం అయిన పోరాటంలో వారిపట్ల సంఘీభావాన్ని ప్రకటించారు. వారు సంధ్యాన్నం భోజనం టిఫిన్ సమయంలో సమావేశమైనారు. మనుపువున్న బ్యాడ్జులు ధరించారు. ఆంధ్ర ప్రాంతం ప్రజలపట్ల, ప్రభుత్వ వైఖరి నిరసను కూడా వారు తెలియజేశారు.

PATENT PENDING

రోజుకు నాలుగు సుండి ఆరు ఎకరాల ప్రయోగానికి సిపయుక్తం అది ఎన్నటికీ చెడదు అంటారు.

నివారణి టైప్-ఎ
నేలలో నడపబడే స్ప్రేయర్.మరియు డస్టర్

కీటక నాశని ప్రయోగ విధానమును అభివృద్ధి కరంగా మార్చివేసింది.
ఎక్కువ పని చౌక ధర
అన్నిటికంటె అత్యుత్తమం
దృఢత్వంలో అత్యుత్తమం

నిర్మించువారు:
టాపిజి ఎంటర్ ప్రైసెస్
ఎ-1, హంట్ చాంబర్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
మరోల్ నాకా, అంధేరి-ఘట్లా రోడ్,
బొంబాయి-400 059

—: లభించు స్థలములు :—
1. మెస్సర్స్ లగిడిరాం వెంకట నరసింహారావు, పట్నంబజార్, గుంటూరు.
2. మెస్సర్స్ నాథం అల్వారు సన్స్ & కో, కెనాల్ రోడ్, విజయవాడ.
3. మెస్సర్స్ రాజ్యాస్ట్రేయర్స్, భద్రాచలం, చెర్ల, వెంకటాపురం.
జిల్లావారి డిస్ట్రిబ్యూటర్ ఏనుకు వ్రాయకోరు చున్నారు.

AMRUTANJAN
Pain Balm
Amrutanjan Ltd.

అమృతాంజనం
చప్పున తగ్గిపోతుంది!

జలుబులు, ఒళ్లనొప్పి, తలనొప్పి, వెలుకలు — వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాగా ఉన్నరోలు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాల పైగా ఇంటింటి దీపమై వెలుగులీంది.అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఆదా చేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.
అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున చల్లగా తగ్గిస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్ AM-3980

బావినీరు శుభ్రంగా వుంచండి:
ప్రతి బావిసుట్టును గోడ అవసరము. అది పిరమిడ్ సిమెంటుతో నిర్మిస్తే మురికి నీరు బావిలో చొరకుండా నివారింపి, బావినీటిని కలుషితము కాకుండా వుంచును. అందువలన నిరంతరము బావినీరు పరిశుభ్రముగా నుండును.
పిరమిడ్ సిమెంటు శీఘ్రకాలములో అధిక దృఢత్వమును పొందును. దీనియందు మెగ్నీసియా వాలా తక్కువగా నున్నది. అందువలన చట్రములను (పట్టరింగ్స్) తక్కువ వ్యవధిలో తొలగించి నిర్మాణాలామును తగ్గించుకొనవచ్చును. ఇది దాన్యాతలో ISIవారు నిర్దేశించిన ప్రమాణములను అధిగమించియున్నది.

పిరమిడ్
అంతర్నిర్మితమయిన దృఢత్వమునకు,
పొదుపుకు పిరమిడ్
పెట్టినది పేరు

తయారుచేయువారు:
పాన్యా సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్‌నగర్ P.O.,
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్
బ్రాంచీలు: బెంగళూరు - బొంబాయి - హైదరాబాద్ - హుబ్లీ - మెస్సేలు - నాసిక్ - పూనా - రాయచూర్
PYRAMID 50 KG CEMENT
PC-6679

పడిన్ను రోజుల తరువాత మీ జుట్టు రంగు తగ్గుతుంది.
ఇండియలో తయారయినది
TOPAZ
STAINLESS
ఇండియన్ బ్లేడ్ తయారు చేసినది!
BMAIT 227 D TL

తెల్లవెంట్రుకలుండవు

పోగడడం మాకు ఇష్టంలేదు. కాని మా "కేశ కుంబల్" ఆయుర్వేదిక్ హెచ్ఓడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చుతుంది. మీకుకూడ తెల్ల వెంట్రుకలు నల్లగా మారితే, అవి పైన నల్లని వెంట్రుకలే వస్తుంది. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 పైగా ప్రశంసా పత్రాలు వ్రాశారు. లాభంకలుగకపోతే డబ్బు వాపసు. ధర రు. 10—

Prem Trading Co., (V.N.)
P. O. Katri Sarai (Gwalior)

ఆంధ్రరాష్ట్రము మరియు మద్రాసు ప్రజల వేలువు నమునరించి రాత :

కవిరాజ పండిట్

దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతి సంపదించండి.

2 గ్రహాలు పోటీకు సిద్ధం: భారత్ సమ్మతి

—లోక్‌సభలో స్వరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : ఆదిన రేఖ వెంబడి ఉన్న ధున్, పికోట్ గ్రామాలపై భారతదేశం తన హక్కును వదులుకున్నది. ఈ గ్రామాల విస్తీర్ణం 0.45 చదరపు కిలో మీటర్లు.

టాక్ చాక్ నుంచి తన సైన్యాలను ఉపసంహరించుకొనడానికి పాకిస్తాన్ అంగీకరించిన మీదట సుహృద్భావ సూచనగా భారత్ ఇందుకు అంగీకరించింది.

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్ సింగ్ నేడు లోక్‌సభలో చేసిన ఒక ప్రకటనలో ఈ విషయంలో తెలిపారు.

మంత్రి ఈ ప్రకటన చేయగానే, ఈ విషయమై చర్చ జరగాలని జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ విజ్ఞప్తి చేశారు.

1971 డిశంబరు 17వ తేదీన జరిగిన కాల్పుల విరమణ ఫలితంగా ఏర్పడిన ఆదీన రేఖను మ్యాపులలో గుర్తించబడిన విధంగా—వివరిస్తూ సభవారిముందు ఒక పత్రం ఉంచబడింది.

లక్ష్మణదాస్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వల్ల ఉభయ ప్రాంతాలలో తీవ్ర అలజడి రేకెత్తిందని, ఆంధ్ర ప్రాంతంలో మూడు కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగిందని ఆంధ్ర ప్రాంతంలో ఉద్యమం వికృత రూపం దాల్చడం విచారకరమని ఆయన అన్నారు.

ముల్కీ సమస్య సున్నితమైనదని, నిర్మాణాత్మక పద్ధతిలో దీనిని పరిష్కరించాలని ఆయన వివరించారు. ఇది ఉద్యోగాలకు సంబంధించిన సమస్య. ప్రస్తుత పరిస్థితిలో వచ్చే 10, 15 ఏండ్లు అదనపు ఉద్యోగాలు కల్పించే స్థితి ప్రభుత్వానికిలేదు. పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. అందుకు అందరూ సమైక్యంగా, శాంతియుతంగా పోరాడి సాధించుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు.

3, 4 ఏళ్ల నుండి ఆనేక జిల్లాలలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడి సామాన్య ప్రజలు నిత్య జీవనం గడపడానికి సతమతమవుతుంటే ఒక్కరు కూడా నోరు మెదపకుండా ఇప్పుడు సున్నితమైన వ్యవహారాలకు, స్వల్ప విషయాలకు రాజకీయ రంగుపూయడం తమకు క్లేశాన్ని కల్గిస్తున్నదని ఆయన తెలిపారు.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలులో రాజధాని పెట్టడానికి అధిక సంఖ్యాకులు ఒప్పుకోనప్పుడు, అక్కడ చేసేవి తాత్కాలిక గూడారాలేనని విశాలాంధ్ర వస్తే హైదరాబాద్ పోతామని చెప్పిన శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇప్పుడు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించడం,అత్యంత విచారకరమని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు.

1956లో జరిగిన పెద్దమనుష్యుల ఒప్పందం నుండి జరిగిన పరిణామాలను ఆయన ప్రస్తావించారు. ఇప్పుడు ప్రధానమంత్రి పంచసూత్ర పథకానికి పట్టువిడుపులు లేకుండా ఉభయ ప్రాంతాలు ఆందోళన చెయ్యడం సమంజసం కాదని ఆయన అన్నారు.

ఏది ఏమైనా ముల్కీ వ్యవహారం గురించి తెలుగుజాతి రెండు ముక్కలు కారాదనేభావం ఇరు ప్రాంతాలలోనూ ఉన్నందుకు ఆయన హర్షం వ్యక్త పరిచారు.

ప్రశాంత వాతావరణంలో యీవిధ్వేష సమస్య పరిష్కారం అవుతుందని స్వల్ప సమస్యను రాజకీయ సమస్యగా చేసి సంకుచిత ప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి విచ్ఛిన్న శక్తులు పాంచి ఉన్నాయని, అట్టి శక్తులను జాగ్రత్తగా గమనించి వ్యవహరించాలని శ్రీ లక్ష్మణదాస్ ఆంధ్ర ప్రజానీకానికి ముఖ్యంగా విద్యార్థులకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలను లోగడ నుంచి అమలు చేయ వీలులేదని న్యాయశాస్త్ర కోవిదులు తమకు చెప్పినట్లు ఆయన వెల్లడించారు.

రాజీనామా చేయవలసిందని లేకపోతే తమ ప్రాణానికి ముప్పు వాటిల్లగలదని తమకు ఎవరో అనామదేయుడు జాబు వ్రాశాడని, ఇట్టి బెదరింపులు తాము ఖాతరు చేయబోమని శ్రీ లక్ష్మణదాస్ స్పష్టం చేశారు.

సామాన్య ప్రజానీకానికి ముల్కీ వ్యవహారం ఏమీ పట్టలేదని కూడా ఆయన అన్నారు.

ముల్కీ పూర్తిగా అమలు లేదా రాష్ట్ర విభజన

వరంగల్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల విజ్ఞప్తి

వరంగల్, డిసెంబర్ 12 : వరంగల్ సహా జిల్లాలోని అన్నిచోట్ల అన్ని వర్గాల ప్రభుత్వోద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు, వైద్య శాఖ ఉద్యోగులు, అన్ని కళాశాలల ఉద్యోగులు నేడు సమ్మెలో పాల్గొన్నారని, తెలంగాణా ఉద్యోగులసంఘం వర్గాలవారుచెప్పారు. పోలీసు శాఖకు డెప్యుటేషన్‌పై పంపబడిన డ్రైవర్లు కూడా సమ్మెలోపాల్గొన్నట్లు చెప్పబడుతున్నది. సమ్మె చేస్తున్న గెజిటెడ్ ఆఫీసర్లు టవున్ హాలులో సభ జరిపారు. ఆ తర్వాత వారి ప్రతినిధివర్గం జిల్లా కలెక్టర్‌ను కలుసుకుని వినతి పత్రం సమర్పించి, దానిని ప్రభావికి పంపవలసిందిగా కోరింది. ముల్కీ నిబంధనలను సంపూర్ణంగా అమలు పర్చాలని, వీలుకాకపోతే రాష్ట్ర విభజనకు బిల్లు ప్రవేశపెట్టాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. (స్వ.వి.)

కంచికచర్ల పోలీస్ స్టేషన్‌పై జై ఆంధ్ర పతాకం పెట్టేయత్నం

విజయవాడ, డిసెంబరు 12 : కృష్ణా జిల్లాలో వివిధ ప్రాంతాలలో నేడు కూడా తాలూకా, మున్సిపు ప్రభుత్వ కార్యాలయాలపై ఆంధ్ర ప్రజాపరిషత్ వాలంటీర్లు జై ఆంధ్ర పతాకావిష్కరణ యత్నం చేశారు.

కంచికచర్లలో పోలీసు స్టేషన్‌పై జై ఆంధ్ర పతాక ఎగురవేసే ప్రయత్నం చేసిన 7 మందిని అరెస్టు చేశారు. వేరే ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నందులకు మరి 13 మందిని కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

జగ్గయ్యపేట తాలూకాఫీసుకు 200 గజాల ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. జగ్గయ్యపేటలో తాలూకాఫీసు వద్ద 15 మంది, నందిగామలో 13 మంది, గన్నవరంలో 13 మంది నేటి మధ్యాహ్నంలోగా అరెస్టు అయినారు అని నేడిక్కడ అధికారవర్గాల ద్వారా తెలిసింది.

విజయవాడలో

విజయవాడ తాలూకా కార్యాలయంపై జి. కొండూరుకు చెందిన విద్యార్థి యువజన సమాఖ్యవారు 16 మంది వలంటీర్లు జై ఆంధ్ర పతాకం ఎగురవేశారని పైలవరం నియోకవర్గ ఆంధ్ర ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ తుమ్మూరు శివరామకృష్ణ నేడు ఒకపత్రికా ప్రకటనలో వివరించారు.

అయితే మధ్యాహ్నం దాకా అరెస్టులు జరిగినట్లు అధికార ధ్రువీకరణ జరుగలేదు.

ఆఫీసులకు హాజరైన తెలంగాణా ఉద్యోగులకు కుంకుమ, గాజులు

హైదరాబాద్, డిసెంబరు 12 : ఇవాళ తెలంగాణా ఎన్. జి. ఓ. లు జరిపిన ఒకరోజు లాంచనపు సమ్మె సందర్భంగా సమ్మెలో పాల్గొనక, ఆఫీసులకు హాజరైన ఎన్. జి. ఓ. లకు, డిప్యూటీ కార్యదర్శులు, అసిస్టెంట్ కార్యదర్శులు, సెక్షన్ ఆఫీసర్లకు సహా గాజులు, కుంకుమపెట్టి దాదాపు 100 కవర్లకు తెలంగాణా కార్యాచరణ సంఘం (సచివాలయశాఖ) నాయకులు పంపించారు.

ఇదివరలో తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం (సచివాలయశాఖ) అధ్యక్షుడుగా ఉండి ఇప్పుడు ఇరిగేషన్ శాఖలో సెక్షన్ ఆఫీసరుగా ఉన్న శ్రీ ఎం. విశ్వనాథంకు కూడా ఇలాంటి కవర ఒకటి అందింది.

ఈ కవర్లు ఇవ్వబడినవారిలో శ్రీ ఎ.ఆర్. శ్రీనివాసరావు (డిప్యూటీ కార్యదర్శి) శ్రీ బి. ఆర్. భూషణం (డిప్యూటీ కార్యదర్శి) రషీద్ ఖురేషి (అసిస్టెంట్ కార్యదర్శి), చాంద్‌పాషా కాజీది (సెక్షన్ ఆఫీసర్) పద్మారావు (సెక్షన్ ఆఫీసర్) హెచ్‌ఓడ్‌సహితం సెక్షన్ ఆఫీసర్ ఉన్నారు.

సచివాలయ తెలంగాణా ఎన్. జి. ఓ. ల ప్రాంతి ఆసోసియేషన్ చెప్పినదాని ప్రకారం అసిస్టెంట్ కార్యదర్శులు సహా గెజిటెడ్ ఆఫీసర్లు నూటికి 90 శాతం, తెలంగాణా ఎన్. జి. ఓ. లు 50 శాతం ఆఫీసులకు జరుగ్గ నారు.

బందరు, డిసెంబరు 12 : మాపిటేవివద్ద ఆర్. టి. సి. బస్సు దహన సంఘటనకు సంబంధించి నిన్న పగలే 7 గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. అంతకుముందు 20 మంది అరెస్టు జరిగిందని పోలీసు వర్గాల వారు తెలిపారు. (స్వ.వి.)

పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డిపై ఘెరావో

రాజీనామాకు పట్టుదల : ఏలూరు సభలో తీవ్ర గందరగోళం

ఏలూరు, డిశంబరు 12 : నిన్న సాయంకాలం జిల్లా కాంగ్రెసు భవనములో కుమారి అచంట కళావతి అధ్యక్షతన జరిగిన అభిప్రాయసేకరణ కార్యక్రమములో పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణను తీవ్రంగా అవమానించాలని ప్రయత్నం జరిగింది. దాదాపు 5 గంటల సేపు విద్యార్థులు ఆయనను ఘెరావో చేశారు. ఎన్. జి. ఓ. లు, డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపారులు, విద్యార్థులు, పత్రికా విలేకరులు, తదితరులు హాజరైన ఈ సమావేశంలో శ్రీ వల్లూరి శేషాచలం లేవి శ్రీ కొమ్మారెడ్డి సమైక్యతావాదా, వేర్పాటు వాదా అని ప్రశ్నించారు. ప్రజాభిప్రాయానికి కట్టుబడి ఉంటారా, పార్టీ అభిప్రాయానికి కట్టుబడి ఉంటారా అని కూడా ప్రశ్నిం

(మిగతా 3 వ పేజీలో)

ఎవచి తావారి ప్రాధాన్యత నం. 1 రామకృష్ణ, సువర్ణ.

చిత్ర సమీక్ష

కాలం మారింది

నిజంగానే తెలుగుసినిమాలలో యీమధ్య "కాలంమారింది" అనిపిస్తున్నది. శుభ్రంగా వున్న సినిమాలు "కాలంచచ్చింది" అనిపించింది యీ కాలంమారింది చూస్తే. . . . .బాగుంది. మనుషుల శరీరాల దాహంమీద ఎన్నోసీన్లు మాలు వస్తున్న యిటీవలి కాలంమారింది. మళ్లీ మానసిక సంఘర్షణల కథలు వెలిశాయి! మమతా ప్రొడక్షన్స్ వారి కాలంమారిందిలో "మమత" మనిషి 'మనుగడ' కు 'పూవుకు' "తావి" లాంటి దనిపిస్తుంది. అంటలాని పిల్లను పెంచి కుంభభ్రష్టుడైన లక్ష్మీపతి ఒక తరానికి చెందిన వాడైతే ఆ అమ్మాయి సుగుణాలనే చూసి ప్రేమించి పెళ్లాడిన యువకుడు శ్రీనివాస్ రెండోతరంవాడు. ఈ రెండు తరాల మధ్య ఒక పల్లెలో మరొక పట్నంలో వచ్చిన వాతావరణం మార్పులను "కాలంమారింది" కేవలమాత్రంగానైనా స్పృశించింది.

యువనిర్మాత వాకిరాజు ప్రకాశం సమర్థత అభిరుచి కూడా మంచిది. బాగా రాణించాయి. నిర్మాతల వ్యాపారదక్షత కూడా హర్షించదగ్గది. ఇలాంటి సినిమాలలో 'నినాదాల'కు ఉపన్యాసాలకు గొప్పవాన్పు వుంటుంది. దాన్నిదూరంగా పెట్టిన రచయిత, దర్శకుడు అభినందనీయులు. క్లుప్తంగానే మాట్లాడుతాయి పాత్రలు. గుమ్మడి, అంజలీదేవి యీమధ్య ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగల దంపతులుగా వున్నట్లున్నారు. అంజలీదేవి 'మూగనోము'లో కొత్త మార్పులో గొప్పగా నటిస్తే గుమ్మడి చిత్రానికి ప్రాణాధారమైన నటన చూపాడు. శోభన్ బాబు శారదల జంట హుషారుగా వుంది. మంచివాట్ని పిచ్చివాడంటారా? యీ లోకంలో ఎం.ఎల్.ఏ., ఏకాంబరేశ్వరునిగా అల్లురామలింగయ్య చివర బైలుకు సారీ! పిచ్చాసుపత్రికి పోతాంలే జాలేస్తుంది. మంచి 'పెర్ఫెక్ట్'.

శుభ చిత్ర సంగీతదర్శకుడు రాజేశ్వరరావు, సంగీతం విశ్వనాథ, స్క్రీన్‌ప్లే, కెమారా ఆలోకకుమార్‌లను ప్రశంసించాలి. లక్ష్మీ కంఠాన్నువారి చిత్రం నిడదవోలు లక్ష్మీ, కుటుంబ సమేతంగా "మూడబుల్" చిత్రం.

—వీరాజీ

జూనియర్ ఇంజనీర్ల సమ్మె నూరుశాతం జయప్రదం

విజయవాడ, డిసెంబరు 12 : ముల్కీ నిబంధనలను జూనియర్ ఇంజనీర్ కు వర్తింపచేస్తున్నందుకు నిరసనగా ఆంధ్ర ప్రాంతంలో జూనియర్ ఇంజనీర్లు నిన్నటినుంచి ప్రారంభించిన నిరవధిక సమ్మె నేడు రెండవ రోజు కూడా నూటికి నూరుపాళ్లు జయప్రదంగా సాగిందని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల కార్యాచరణ సంఘం నేడు ప్రకటించింది.

ఈ కార్యాచరణ సంఘం ఇవాళ ఇక్కడ సమావేశమై మధ్యాహ్నం 2 గంటల వరకు సమ్మె పరిస్థితిని సమీక్షించింది.

విజయవాడలో పీ.డబ్ల్యూడి, ఇరిగేషన్, రోడ్లు, బిల్డింగ్‌లు, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రిసిటీబోర్డు వగైరా లన్ని శాఖలకు చెందిన జూనియర్ ఇంజనీర్లుఎవరూ ఇవాళ పనికి వెళ్లలేదు. గుణదల' లాడేపల్లి సబ్‌స్టేషన్‌లు షిఫ్ట్‌లలో పనిచేసే జూనియర్ ఇంజనీర్లుకూడా పనికి వెళ్లడం మానివేయడంతో సమ్మె నూటికి నూరుపాళ్లు జయప్రద మైంది.

హైదరాబాద్:—విద్యుత్‌సౌధ, ఏపీ ఇంజనీర్ (బి.బి.ఆర్‌ఆండ్‌బి)కార్యాలయాలలోరిసర్చి లేబోరేటరీ (హిమయత్ సాగర్) లలో పని చేస్తున్న ఆంధ్ర జూనియర్ ఇంజనీర్లు సమ్మెలో పాల్గొన్నారు.

కర్నూలు : రూరల్ ఇంజనీరింగ్ సర్వే, పబ్లిక్ హెల్త్, జిల్లా పరిషత్ రోడ్లు బిల్డింగ్‌లు, ఇరిగేషన్ శాఖ లకు చెందిన జూనియర్ ఇంజనీర్లు డిసెంబర్ 7వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు.

కడప :— హైలెవెల్ కెనాల్స్, ఎలెక్ట్రిసిటీ బోర్డు (ఆపరేషన్ సర్కిల్) ఇవాళ రెండవ రోజు సమ్మె కొనసాగించారు.

నరసారావుపేట—నాగార్జునసాగర్ కెనాల్, ఆర్ అండ్‌బి ఎలెక్ట్రిసిటి జూనియర్ ఇంజనీర్లు ఇవాళ 2 వ రోజు సమ్మె సాగించారు.

ఒంగోలు: నేషనల్ హైవేస్ బిల్డింగ్ డివిజన్ నాగార్జునసాగర్ కెనాల్ ఎలెక్ట్రిటీ బోర్డుకు చెందిన జూనియర్ ఇంజనీర్లు 2 వ రోజు సమ్మెసాగించారు.

రాజమండ్రి: — నేషనల్ హైవేస్, జిల్లా పరిషత్ ఎలెక్ట్రిసిటీ జూనియర్ ఇంజనీర్లు 2 వ రోజు సమ్మెలో పాల్గొన్నారు.

కేంద్ర కార్యాచరణ మండలి కార్యవర్గం

విజయవాడ, డిశంబరు 12 : కేంద్ర కార్యాచరణ మండలి కార్యవర్గం యీ క్రింది 38 మంది పేర్లను నిస్వార్థత విడుదల చేశారు. శ్రీయుతులు నడింపల్లి టి. వి. ఎస్. చలపతిరావు, ఎస్. వెంకటరత్నం, బి. రత్నసబాపతి (ఎం. ఎల్. ఏలు) జాగర్ల మూడి చంద్రమౌళి, బి. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఏ) కుడిపూడి ప్రభాకరరావు (ఎం. ఎల్. ఏ)సి. వి. కె. రావు, పి. భుజంగరావు, శ్రీమతి డి. ఇందిర (ఎం. ఎల్. ఏ) అచ్యుతరామరాజు (ఎం. ఎల్. సి) పీటర్‌పాల్ (ఎం. ఎల్. ఏ) క్రొవ్విడి లింగరాజు, ఏ. బి. నాగేశ్వరరావు, హెచ్. ఆర్. శాయోజీరావు ఎన్. వీరాచారి, పి. భూపతిరాయుడు, బషీర్‌అహ్మద్, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, ఎస్. ఎం. కె. మొహిద్దీన్, ఆర్. రాజగోపాలరెడ్డి, టి. ఎస్. ప్రసాదరావు, వి. రామకృష్ణ, జి. అరుణకుమార్ (రిపబ్లికన్ పార్టీ) వై. శివాజీ, డా. యు. వెంకటరత్నం, ఎం. వి. రామమూర్తి (అడ్వోకేట్) వై. రాజగోపాలరావు, వై. చంద్రశేఖరరావు 31వ పేరు వాణిజ్యమండలి ప్రతినిధి ఇంకా నిర్ణయం కాలేదు. ఎం. వి. ఆర్. అప్పారావు చౌధురి(విలేజి హెడ్మన్‌ల సంఘం) ఎం. మృత్యుంజయరావు, ఏ. బులిస్వామి (రాజోలు తాలూకా) కె. సుబ్బారెడ్డి (గుంటూరు)ఎం. సుబ్బారావు (బాపట్ల) టి.వి. వెంకయ్య (నరసారావుపేట)డి. రామసత్యనారాయణ.

కేంద్ర కార్యాచరణ మండలికి విద్యార్థులు తమ కార్యాచరణ సంఘాల నుంచి ఇచ్చిన ఒక సమన్వయజాబితా పేర్లను ఇన్నూతమ పూర్తి మద్దతు ఉండగలదని ప్రకటించారు. మండలి కార్యదర్శి శ్రీ గంగాధర రెడ్డి పత్రికల వారికి యిచ్చిన విద్యార్థుల పేర్లు యీ క్రింది విధంగా ఉన్నాయి :

ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సంయుక్త కార్యాచరణ సంఘం తరపున 15, విజయవాడ కార్యాచరణ సంయుక్త కమిటీ తరపున 6 పేర్లు యిలా ఉన్నాయి.

6 పేర్లు: శ్రీయుతులు వి.టి.ఎం.ప్రసాద్, కె. ప్రసాదరావు, రామిరెడ్డి (తిరువలి) సత్యనారాయణ (తణుకు) పి. బి. వెంగలరెడ్డి (రాజమండ్రి) ఎల్. నాగభూషణరావు (గన్నవరం)

15 పేర్లు : శ్రీయుతులు పి. శోభనాద్రి (శ్రీకాకుళం) ఎన్. నాగభూషణరావు (విశాఖ) సి. చంచలరావు (తూ. గో. జిల్లా) ఎ. స్వామినాయుడు (ప.గో. జిల్లా) వి. విజయకుమార్ (గుంటూరు), కె. హరిబాబు (ఒంగోలు) కె. వెంకయ్యనాయుడు (నెల్లూరు) ఎన్. శేషానందరెడ్డి (చిత్తూరు) బి. జె. ఆగస్టీన్ (కడప) వెంకటరావు(అనంతపురం) బాలరెడ్డి (కర్నూలు) కె. శ్రీధరరావు, ఐ. శశిధరరెడ్డి, ఎం. ఎస్. రామారావు.

సమస్త గ్రహ బాధలు నివారణ చేయబడును.

డా॥ మెడపాటి జగన్నాథరావు
ఆస్ట్రోలజీ
మండపేట, హెచ్‌ఎస్ ఆలమూరుతాలూకా, బ్రాంచి రావులపాలెం తూ.గో.జిల్లా.

1972, డిసెంబరు 15వ తేదీకి చెల్లించవలసిన అడ్వాన్సు పన్ను మీరు డిపాజిట్ చేశారా ?

డిసెంబరు 31వ తేదీ తర్వాత, అయినా మార్చి 31వ తేదీ అంతకు ముందు, తమ ఖాతా పూర్తి చేసుకోవాలనుకునేవారు, రెండవ వాయిదా మొత్తాన్ని 1972 డిసెంబరు 15లోగా డిపాజిట్ చేయాలి.

డిసెంబరు 31వ తేదీ లేదా అంతకు ముందు తమ ఖాతాలు పూర్తి చేసుకునేవారు, మూడవ వాయిదా మొత్తాన్ని 1972 డిసెంబరు 15లోగా డిపాజిట్ చేయాలి.

అడ్వాన్సు పన్ను చెల్లించకపోతే అదాయం పన్ను, చట్టం క్రింద జరిమానా, వడ్డీ విధించవలసి వస్తుంది.

చలాన్‌ల మీద మీ శాశ్వత ఖాతా సంఖ్య గుర్తించండి.

జారీ చేసిన వారు :
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (టెస్ట్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్)
న్యూ ఢిల్లీ.

davp 72/494

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, కడప.

టెండర్ నోటీసు తేది 4-12-72

రహదారులు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారిచే యీ దిగువ నుదహరించిన పనులకు, రిజిస్టరు అయిన కాంట్రాక్టరుల వద్ద నుండి, ప్రఖ్యాతి పొందిన కంపెనీల నుండి, మరియు చీఫ్ యింజనీరు (జా. క.) వారి అనుమతి పొందిన కాంట్రాక్టరుల వద్ద నుండియు లంప్సం కాంట్రాక్టు పద్ధతిపై సీలువేసిన టెండర్లు వారి ఆఫీసునందు ది. 20—1—73 తేదీ మధ్యాహ్నం గం 3—00 ల వరకు తీసికొనబడును. అదే రోజున మధ్యాహ్నం గం. 3—30 ని. లకు టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావతు సొమ్ము	దరఖాస్తు ఫారం కొరకు చెల్లించవలసిన సొమ్ము	టెండరు ఫారం కొరకు	కాంట్రాక్టు కాలం	టెండరు సొమ్ము చెల్లించవలసిన కాంట్రాక్టు
1.	బి.సి.సి. రోడ్డు (జా.క. 7) కర్నూలు బెంగుళూరు సెక్షన్ కి.మీ. 212 4 నుండి 229 (మైలు 2 0 నుండి 12.0) వరకు వెడల్పుచేయుట (బలపరుచుట మినహా)	రూ. 31900	ఇ.ఎల్.ఆర్. & బి. కర్నూలు	రూ. 103	18 మాసములు	క్లాస్ 1
2.	—డిటో— కి. మీ. 277.20 నుండి 293 6+57 మీ.(మైలు 42 0 నుండి 52.0) వరకు	44600	డిటో	103	డిటో	క్లాస్ 1
3.	డిటో— కి.మీ. 229 నుండి 245 (మై 12 0 నుండి 22 0) వరకు.	23300	డిటో	103	12 మాసములు	క్లాస్ 1, 2
4.	డిటో— కి.మీ. 245 నుండి 277.2 (మై 22 0 నుండి 42 0) వరకు.	58700	డిటో	103	18 మాసములు	క్లాస్ 1
5.	డిటో— కి. మీ. 362.4 నుండి 395 (మై 95 0 నుండి 115.5) వరకు.	73400	డిటో అనంతపురం	103	24 మాసములు	క్లాస్ 1
6.	డిటో— కి.మీ. 395 నుండి 411 (మై 115 5 నుండి 125 5) వరకు.	32700	డిటో	103	18 మాసములు	క్లాస్ 1, 2
7.	డిటో— కి.మీ. 411 నుండి 416.8 (మై 125/5 నుండి 129/2) వరకు.	15800	డిటో	103	12 మాసములు	క్లాస్ 1, 2
8.	డిటో— కి.మీ. 333 నుండి 350 0+62 మి.(మై 75 నుండి 89) వరకు.	44400	డిటో	103	18 మాసములు	క్లాస్ 1
9.	డిటో— కి.మి. 309.4నుండి 330 (మై 62.0 నుండి 75 0) వరకు.	39100	డిటో	103	డిటో	క్లాస్ 1
10.	బి.సి.సి. రోడ్డు (జా. క 7) కి. మి. 348/4+185 మి. నుండి 362/6+130 మి. (మై 87 2+126ఆ నుండి 95 5) వరకు. అనంతపురం వద్ద బైపాస్ చేయుట.	54500	డిటో	103	డిటో	క్లాస్ 1

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. బి.) కడప వారికి టెండరు ఫారముల ఖరీదు 'పి. డబ్లుయు. 111 ఒ. ఆర్' ఖాతాకు పైన చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర కట్టిన చలాన జతపర్చి ది. 10—1—73 తేదీగాని, ఆ లోపుగాని వేరులాగున వంపవలెను. టెండరు ఫారములు ది. 15—1—73, 16—1—73 తేదీలో నడరు సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసు యివ్వబడును. ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు తిరస్కరించుటకు నడరు సూపరింటెండింగు ఇంజనీరు వారు అధికారము కల్గియున్నారు.

టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

సూపరింటెండింగు ఇంజనీరు
ఆర్. మరియు బి. / కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ — మురుగునీటి పథకము విభాగము

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము,
స్పెషల్ డ్రయినేజి సర్కిల్, చీరాల, ప్రకాశం జిల్లా.

టెండరు నోటీసు నం. 19/72-73 తేది 30-11-72

ఈ దిగువ పని లంప్సమ్ ఫారములో సీల్డు టెండర్లు 1, 2 మరియు 3 వ తరగతుల రిజిస్టర్డు కంట్రాక్టర్లు నుండి, పేరొందిన ఫారముల నుండి దిగువ నంతకము దారుచే ది. 3—1—1973 సా. 3—30 గం.వరకు తీసుకొని అదేరోజు సా. 4—0 గం.లకు తెరువబడును.

వరుస నం.	పని పేరు	టెండరు ఫారం కొరకు దరఖాస్తు సొమ్ము	టెండరు ఫారం కొరకు చెల్లించవలసిన సొమ్ము	అమ్మకపు పన్నుతో సహా టెండరు ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
(1)	(2)	(3)	(4)	(5)	
1.	ప్రకాశం జిల్లా, చీరాల తాలూకాలోని రాంపేరు డ్రైయిన్ రైట్‌లరన్ కి.మీ.22.95 నుండి కి. మీ. 24.90 (మై 14/2+485 నుండి మై 15 4+330)వరకు అభివృద్ధి పరచుట.	రు. 5	7,000	రూ. మాసములు	15—45
8.	ప్రకాశం జిల్లా, చీరాల తాలూకాలోని రాంపేరు డ్రెయిన్ రైట్ ఆర్‌సు కి. మీ. 24.90 నుండి కి. మీ. 27 20 (మై. 15 4+330 నుండి మై 17/0) వరకు అభివృద్ధి పరచుట.	5	7,200	మాసములు	15—45

(1) టెండరు డాక్యుమెంట్లుకొరకు దరఖాస్తులు యీ కార్యాలయమునకు 26—12—72 తేదివరకు చేరవచ్చును. నడరు తేదీతరువాత చేరి. దరఖాస్తులను పరిశీలించుట జరుగదు.

(2) టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండెంటింగ్ ఇంజనీరు, చీరాల వారి కార్యాలయమునందు 27—12—72 తేది నుండి 2—1—1973 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 10—30 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు అమ్మబడును.

(3) టెండరు షెడ్యూలు ఖరీదు దిగువ హెడ్ క్రింద నద్ర్ బిలరీలో చెల్లించి నదరు చలానను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను ధరఖాస్తునకు జతపర్చవలెను.

"Public works III other remittances cost of tender Schedules to the credit of the Executive Engineer, Drainage Division, Chirala,

టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు షెడ్యూల్సు వ్యయముగానాని, వారిఅధికారము పొందిన ఏజంట్లు ద్వారాగాని పొందవచ్చును. చలానలు లేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు.

(4) టెండరు పెట్టదలచినవారు లోగడ తాము చేసిన పనుల సమాచారము, వాటి విలువ, పూర్తిచేసిన కాలము, వర్కింగ్ ఆర్డరులో వారి అదీనములో నున్న మినహరీ, వారు రిజిస్టర్డు కంట్రాక్టర్లు అయిన విషయము తెలియపర్చవలెను.

(5) టి.ఇ. ఇంజినీరు ప్రాజెక్టు హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ వద్ద రూ. 50,000/— డిపాజిట్ చేసిన కంట్రాక్టర్లు సూచిత కాలములో మూసిన ధరావత్తు సొమ్ములో 2/5 వంతు చెల్లించవచ్చును.

(6) టెండర్లు డిపార్టుమెంటువారికే యివ్వబడిన నిర్ణీత ఫారములోనే యివ్వవలయును. సీలువేసిన కవరుపైన 'టెండరు' పనిపేరు కంట్రాక్టరు చిరునామా నివరముగా వ్రాసి ఫారములు ఆ కవరులో పెట్టి సీలువేసి యివ్వవలయును.

(7 టెండరు రేట్లు అనుమంజసముగా (మరీ ఎక్కువగానాని మరీ తక్కువగానాని) వున్నయెడల ఆ టెండర్లు అంగీకరించబడవు.

(8) ఎట్టి కారణము తెలియపర్చకుండా, ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లువలయును, ఏ

ప్రధానిపథకంవల్లఆంధ్రప్రాంతం డాక్టర్లకు ముప్పు: ప్రభుత్వవైద్యుల సంఘం హెచ్చరిక

విజయవాడ, డిశంబరు 12 : ప్రధాని పంచసూత్ర పథకాన్ని అమలు పర్చినట్లయితే సుమారు 425 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు, 62 మంది సివిల్ సర్జనులు ఆంధ్రప్రాంతానికి తిరిగి రావలసి వుంటుందని, ఫలితంగా 2 వందల మంది గ్రామీణ వైద్యాధికారుల తొలగింపు, అసిస్టెంట్ సర్జన్‌లకు ప్రమోషన్ అసాధ్యం కాగల స్థితి ఏర్పడగలదని ఆంధ్రప్రాంతపు అసిస్టెంట్ సర్జనులు, సివిల్ సర్జనులు ఆందోళన చెందుతున్నారు.

సరోజినీదేవి నేత్రవైద్యశాల, కేన్సరు వైద్యశాల మొదలైన అధునిక ఆసుపత్రులను ఉమ్మడిఖర్చుతో మరింతగా అభివృద్ధి చేయడం జరిగిందని, యిప్పుడీ పథకంవల్ల ఆంధ్రప్రాంతానికి చెందిన వైద్య పట్టభద్రులు ఆ సంస్థల్లో పనిచేసే అవకాశం

(మిగతా 5 వ కాలంలో)



11తేదీన తెనాలితాలూకా ఆఫీసు పై ఆంధ్రప్రజాపరిషత్ కార్యకర్తలు "జై ఆంధ్ర" పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆరుగురు ఎం. ఎల్. ఏ. ల విజ్ఞప్తి

కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రజల మధ్యకు రావాలి

విజయవాడ, డిసెంబరు 12 : ఆంధ్రప్రాంతం యావత్తు ఒక అగ్ని పర్వతంలాగా ఉందని, ఏ నిముషాన అయినా అది బద్దలు కావచ్చునని, కనుక కాంగ్రెస్ శాసన సభ్యులు తమ నియోజక వర్గాలను వెంటనే సందర్శించి, ప్రజలను కలుసుకోవాలని కోరుతూ ఆరుగురు కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీయుతులు కుడిపూడి ప్రభాకరరావు, వల్లవెంకటరావు, వసంత నాగేశ్వరరావు, బొంటు గోపాలరెడ్డి, పీటర్‌పాల్, ఆరేటి కోటయ్యగార్లు సోదర కాంగ్రెసు శాసన సభ్యులకు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

నియోజక వర్గాలకు వచ్చి, సోదర ప్రజల భావాలు అందోళనను గ్రహించడం చాలా అవసరమని కూడా వీరి ప్రకటనలో ఉదహరించారు. విద్యార్థులు, ఎన్. జి. వో.లతో ప్రారంభమైన ఆంధ్రోద్యమం ఇప్పుడొక కీలక స్థాయికి చేరిందని, ఇప్పుడు రాజకీయవాదులు, ముఖ్యంగా శాసనసభ్యులు దానిలో పాల్గొని దానిని బలపరచవలసి ఉంటుందన్నారు. డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, గెజిటెడ్ ఆఫీసర్లు వంటి మేధావులు కూడా ఉద్యమంలోకి దూకారని, ఈ సంగతులన్నీ శాసన సభ్యులు తమ నియోజక వర్గాలకువచ్చి ప్రజలతో మాట్లాడితే కాని తెలియదని, ప్రాంతానికి దూరంగా హోటళ్లలో సంబంధంలేకుండా ఏకాకిగా ఉండిపోతే వారు ఏమీ తెలుసుకొనలేరన్నారు. ఇందులో శాసనసభ్యులు ఎలాంటి ఆలస్యం చేసినా, పరిస్థితి విషమించ గలదని, ప్రజలను సమాధాన పరచడం లేదా ప్రజలతో కలిసి నడవడం ఒక్కటే శాసన సభ్యులకర్తవ్యమని కూడా వారి సందర్శనంలో సోదర శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ ప్రతినిధులకు విజ్ఞప్తి

ఆంధ్ర ప్రాంతంలోని పంచాయతీ సమితుల అధ్యక్షులు, సర్పంచులు శాంతియుత సమయంలో ప్రజల తరఫున నిజాయితీ, నిస్వార్థంగా ప్రజల భావాలకు ప్రాతినిధ్యం వహించాలని సోదర ప్రతినిధులకు ముగ్గురు సమితుల అధ్యక్షులు (శ్రీయుతులు సరంగు కుక్కుటేశ్వరరావు (అమలాపురం) ఎన్. టి. చిరంజీవిబాబు (సుబ్బిడిపేట) సి. రామకృష్ణరాజు (దొత్తవేటు) సంయుక్త ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆంధ్రులకు సముచితమైన గౌరవ స్థానం అభించజేయడానికి ఆంధ్ర ప్రజ యావత్తు ఉవ్విత్తున లేచిందని, ఆంధ్రకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటువల్లనే ఇది సాధ్యపడగలదని కూడా వీరి ప్రకటనలో ఉదహరించారు.

సమైక్య రాష్ట్రానికి కృషిచేయాలి

విజయవాడ, డిసెంబరు 12 : హరిజన, హరిజన క్రైస్తవ తదితర వెనుకబడిన వర్గాలకు విస్తృత విద్యా సౌకర్యాలు కల్పించాలని, ఆర్టు, కళాశాలలో కూడా 25 శాతం రిజర్వేషను వర్తింపచేయాలని, పంచసూత్ర పథకం ప్రాతిపదికపై ముల్కీ వివాదాన్ని పరిష్కరించి సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలని కోరుతూ ఆది ఆంధ్ర క్రైస్తవ విద్యార్థుల అత్యవసర సమావేశంలో తీర్మానించారు. శ్రీయుతులు పి. ఎల్. సుబ్రహ్మణ్యం, ముక్కాల నాగభూషణం, రాజన్, పి. మధుశ్రీ హృదయరాజు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కె. భాస్వంతరావు అధ్యక్షత వహించారు.

భూసంస్కరణలు, పట్టణ ఆస్తుల పరిమితి విధింపు వంటి కార్యక్రమాల సత్వరం అమలు పరచాలని కోరుతూ కూడా తీర్మానించారు.

విజయవాడ తాలూకా ఎదుట 7 గురి సత్యాగ్రహుల అరెస్టు

విజయవాడ, డిసెంబరు 12 : నిన్నటికిముందు విజయవాడ తాలూకా ఆఫీసు వద్ద పేర్వేరు గ్రామాలకు చెందిన ఏడుగురు జై ఆంధ్ర పతాకం ఎగురవేయ యత్నించినప్పుడు పోలీసులు వారిని ఏడుగుర్ని స్వాధీనంలోకి తీసుకున్నారని నేటిక్కడ అధికారికంగా తెలిసింది.

ఆంధ్ర ప్రజా సంఘటన శ్రీ తెరుకూరి నాంచారయ్య నేతృత్వంలో జై ఆంధ్ర పతాకాన్ని ఎగురవేయనున్నట్లు సత్యాగ్రహులు అరెస్టు అయినారని సేకరించి వివరాలు తెలిపారు. శ్రీయుతులు రంగం సత్యనారాయణ (విద్యార్థి యువజన సమాజ్య కార్యదర్శి) వి. మల్లిఖార్జున రావు, గారపాటి నరసింహారావు, అళ్ల కోటేశ్వరరావు, సర్రా నాగమల్లేశ్వరరావు, నిమ్మగడ్డ ప్రభాకరరావు. వీరికి నాయకత్వం వహించిన శ్రీ జొన్నలగడ్డ మాధవరావు (మైలవరం ఆంధ్ర ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షులు).

పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉద్యోగుల సమ్మె

విజయవాడ, డిసెంబరు 11: స్థానిక పారిశ్రామిక శిక్షణా సంస్థ ఇన్‌స్ట్రక్టర్లు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గం శ్రీ కె. నాగేశ్వరరావు, శ్రీ ఎ. ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో సమావేశమై ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం పోరాడడానికి, 12 వ తేదీనుండి నిరవధిక సమ్మె చేయడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు. మంత్రులు శాసన సభ్యులు రాజీనామా చేయాలని కోరారు. మృత పీరుల కుటుంబాలకునష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు.

ఎన్. జి. ఒ. నాయకులు సమ్మె విరమించమని పిలుపు యిచ్చేవరకు సమ్మె సాగించవలసిందిగా మినిస్టీరియల్ సిబ్బంది సహా సంఘ సభ్యులందరు సమ్మె కొనసాగించవలసిందిగా రాష్ట్ర గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం కార్యదర్శి శ్రీ కె. ఐ. జి. ప్రసాద్ ఒక విజ్ఞప్తిలో పేర్కొన్నారు. రాజీనామా చేసిన ఆంధ్ర మంత్రులను అభినందించారు.

(2 వ కాలం తరువాయి)

కోల్పోతున్నారని వారు పేర్కొంటున్నారు.

అందువల్ల ఆంధ్రప్రాంతానికి చెందిన ఈ మెడికల్ ఆఫీసర్లందరూ "ఆంధ్ర మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్"గా ఏర్పడి, ఈ నెల 3వ తేదీన గుంటూరులో సమావేశమై తమ కోర్కెల సాధనకు కృషి ప్రారంభించారు.

వైద్య సర్వీసులోని సివిల్ సర్జన్‌లు, సివిల్ అసిస్టెంట్ సర్జనులకు నుల్కీ నిబంధనలు వర్తింప జేయరాదని, ప్రాంతీయీకరణను విరమించాలని, రాజధానిలోని అధునాతన వైద్య సంస్థలన్నింటినీ ఉమ్మడిసంస్థలుగా ప్రకటించాలని కోరుతూ వారు తీర్మానించారు.

పంచసూత్ర పథకం ప్రకారం ప్రతిరెండవ ఉద్యోగం తెలంగాణా వారికి ప్రత్యేకించినట్లుగానే, మొదటి, మూడవ ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతానికి కేటాయించాలని, రెండుప్రాంతాల వారికి సర్వీసు నిబంధనలు ఒకే విధంగా అమలు పర్చాలని కూడా వారు కోరారు.

ఆంధ్రమెడికల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు హైదరాబాద్ వెళ్ళి, సైతీర్మానాలను ప్రభుత్వానికి సమర్పించి తగు చర్య గైకొనవలసిందని అభ్యర్థించారు. ప్రభుత్వం ఏవాంటే చర్య గైకొనసందున్న వారిప్పుడు సమ్మె చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని సంఘం పేర్కొన్నది.

శాసన సభ్యుల కర్తవ్యం

శ్రీ దిగవల్లి వెంకటవశిరావు విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 12: ప్రముఖ న్యాయవాది శ్రీ దిగవల్లి వేంకటశివరావు ఈ క్రింది పత్రికా ప్రకటన చేస్తున్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఎంత పెద్ద అనుభవజ్ఞుడైన న్యాయవాది సమర్థుడైన మాజీ శాసన సభాపతియైనందున ప్రజా ప్రభుత్వ సంప్రదాయానికి అనుగుణ్యంగా ప్రజాభిప్రాయాన్నంతటికంగా ఉంటే రాజీనామా చేస్తామని ముందుగానే చెప్పారు. అయితే కాంగ్రెసు పార్టీ లాభాలు పొందుతూ వారు చెప్పినట్లు చేసే శాసనసభ్యులు పార్టీ క్రమశిక్షణకు లోబడి వున్నామని సాకు చెపుతున్నారు. ఏరిలో కొందరికి పరాభవం జరిగింది. ప్రపంచంలోని ప్రజా ప్రభుత్వాలలో అగ్రగణ్యమైన ఇంగ్లండు పార్లమెంటు సంప్రదాయాలలో ఆరితేరిన కన్సర్వేటివుపక్ష నాయకుడు ప్రధాన మంత్రియైన చర్చిల్ 23—3—1955 తేదీన ఉర్‌ఫర్డ్‌లో జరిగిన సభలో పార్లమెంటు సభ్యుని కర్తవ్యమును, పరమ ధర్మమును ఇలా వివరించారు.

"తన అంతరాత్మకేది మంచిదని తోస్తుందో తనకు అత్యంత ప్రేమాస్పదమైన మాతృదేశ క్షేమానికి, గౌరవానికి ఏది అవశ్యకమని తోస్తుందో దానిని చేయడమే పార్లమెంటు సభ్యుని ప్రథమ కర్తవ్యము. పరమ ధర్మము అతని రెండవ కర్తవ్యము తనను పార్లమెంటుకు ఎన్నుకొనిన నియోజకవర్గము వారి పట్ల బాధ్యత వహించడం.

అయితే అతడు వారి క్షేమలాభాలను గూర్చి వారి తరపున పనిచేయడానికి ఎన్నుకోబడిన ప్రతినిధియేగాని, వారేమి చేయమంటే అది చేసే వద్దతిపైని నియుక్తుడైన ప్రతినిధి కాదు.

"తానే రాజకీయ పక్షమునకు చెందియున్నాడో ఆ పక్షము వారికిని, వారి కార్యక్రమాలకు కట్టుబడి యుండవలసిన బాధ్యత తుట్టతుదకు నిర్వర్తించవలసినదేగాని, పైన చెప్పిన రెండింటిని మించినదిగాను."

ప్రధాని పంచసూత్ర పథకాలకు నిరసనగా స్థానిక కొత్తపేట ఎస్. కె. పి. వి. హిందూ హైస్కూల్లు విద్యార్థులు రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్నారు.

పి. విద్యాప్రకాశ్, కె. మారుతీరావు, వి. కనకారావు, పి. వేంకటాచలం నేడు నిరాహారదీక్ష సాగించారు.

ఆంధ్రులకు న్యాయం సమకూరేవరకు నిరాహారదీక్షలు సాగిస్తామని విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. సాంబశివరావు, కార్యదర్శి శ్రీ ఎం. వసువతిలు పేర్కొన్నారు.

ఈ 16 వ తేదీన మున్సిపల్ సిబ్బందిసమ్మె

విజయవాడ, డిశంబరు 12 : ఆంధ్ర ప్రాంతంలో 12 నెల్లాలలో మునిసిపల్ సిబ్బంది 16వ తేదీన ప్రధాని పంచసూత్ర పథకానికి వ్యతిరేకంగా ఒక రోజు సమ్మె చేస్తారు. సంయుక్త కార్యాచరణ మండలి 19వ తేదీన విజయవాడలో సమావేశమై భవిష్యత్ కర్తవ్యాన్ని నిర్ణయిస్తుంది.

ఐ. టి. ఐ. విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

విజయవాడలోని ఇతర కళాశాలల విద్యార్థులు తరగతులకు హాజరయినపుడే ఐ.టి.ఐ. విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని, పార్టీ విద్యార్థులు 15 వ తేదీన విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ప్రకటనచేసి ఉన్నారని, అందువల్ల ఎవ్వరు కూడా ఆ ప్రకటన ప్రకారం తరగతులకు హాజరు కారాదని విద్యార్థి యూనియన్ ప్రతినిధి కె. దుర్గారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు సమైక్యంగా ప్రవర్తించాలని కోరారు.

నేటిరాత్రి 9—30 గంటలకు
వివిధభారతి విజయవాడ (వి)
హైదరాబాద్(సి)కేంద్రములో
వీనస్ సుహీరా పిక్చర్స్ వారి
బాలభారతము
ప్రత్యేక రేడియో కార్యక్రమం
వినండి.

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి

తప్పక చూడండి!
వైజాగ్: రామకృష్ణా
గుంటూరు: శ్రీవిజయలక్ష్మి
బాబుల్ & గీలియా
అక్షయకలర్
సంగీతం: రవి * వెరైటీ బిలీత్

21 కృష్ణదేవరాయలు జయప్రద విక్టర్
వారు పండంటి కాపురం
నిర్మాత: జి. నాగిరెడ్డి మరియు చక్రపాణి
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
పూర్ణోదయా

నేడేచూడండి!
అన్నికేంద్రములలో
విజయవంతంగా
ప్రదర్శించబడుతున్న
అనుపమ ఆకర్షణ
విచిత్రబంధం
ఈస్ట్‌మన్‌కలర్

విజయవాడ - వెంకటేశ్వర (ఏ.సి.)
వైజాగ్ — జగదాంబ
70 MM. (ఏ.సి.)
గుంటూరు— రంగమహల్
లక్ష్మీకాంత్ ప్యారేలాల్ వీనుల్ము
ఆనంద సాగరాన్ని కోలలాడించే
మధుర సంగీత చిత్రం.
సెవన్ ఆర్ట్స్ పబ్లికేషన్స్
రాజాజాలీ
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
ఎస్. ఎస్. ఫిలింస్ రిలీజ్

నేడే చూడండి!
శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
పాపం పసివాడు
ఈస్ట్‌మన్ కలర్
లక్ష్మీఫిలింస్

సెవెరా A
కలర్
కలకత్తాలో
నిజంగా
జరిగిన
ఒక
యువతి
విచిత్ర కథ!
సంగీతం: R.D. బర్మన్
అల్లు: రమాబుల్లు....
ఎడిటింగ్: రమణారావు....

నేడే చూడండి!
శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
పాపం II
వ. వారం
పసివాడు
ఈస్ట్‌మన్ కలర్
లక్ష్మీఫిలింస్

వడపోతలో
నిరూపించబడిన
నైపుణ్యంగలవి
మైకో ఫిల్టర్లు



ప్యూయల్ ఆయిల్, ల్యూబ్రికేటింగ్ ఆయిల్, మరియు గాలి వడపోతకు
మైకో ఫిల్టర్లనే వాడండి
MICO
LICENCE BOSCH

అధికారయుతులైన విక్రయందార్లు:
- శ్రీ అరుణా ఆటోమొబైల్సు
  పోస్టు బాక్సు నెం. 12, కాకినాడ-1
- ప్యారమౌంట్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
  గిప్సన్ కాలనీ, కర్నూలు
- ఇన్‌డస్ట్రియల్ ఇంజనీర్సు
  1/153 మౌంట్ రోడ్డు, మద్రాస్-2
- స్వస్తిక్ డీశల్ అండ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
  "స్వస్తిక్ హౌస్" ఆర్. ఆర్. వీధి,
  ట్రంకు రోడ్డు, నెల్లూరు
- శ్రీ అరుణా ఆటోమొబైల్సు
  పోస్టు బాక్సు నెం. 396
  బందరు రోడ్డు, విజయవాడ-2
- శ్రీ దుర్గ డీశల్ హౌస్
  జవహర్ ఆటోనగర్, విజయవాడ-7
- నేషనల్ ఆటో & హార్డువేర్ స్టోర్సు
  కాశేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2
- శ్రీ అరుణా ఆటోమొబైల్సు
  డాబా గార్డెన్స్, విశాఖపట్నం-4

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 73661 & 75226.